జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 01 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 178 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 08:53:17 వరకు నక్షత్రంరేవతి - 27:24:42 వరకు కరణంవిష్టి - 08:53:17 వరకు, బవ - 20:21:24 వరకు పక్షంకృష్ణ యోగంగణ్డ - 25:50:48 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## శ్రీధర్ బాబుతో జర్మన్ ప్రతినిధి బృందం భేటీ

**సెమీ కండక్టర్ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం**

హైదరాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో జర్మన్‌కు చెందిన జీఐబీఏ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు. సెమీ కండక్టర్ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని సూచించారు.

మిగతా 2లో..

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలు

**త్వరలో జిల్లాలకు సేవల విస్తరణ**
**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

హైదరాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవల విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆయా జిల్లాలకూ దశలవారీగా ఐవీఎఫ్

మిగతా 2లో..

# యుద్ధం మానవాళిని వెనక్కి నెడుతోంది

**దానికి ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది**
**పుతిన్‌కు స్పష్టం చేసిన భారత ప్రధాని మోదీ**
**కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ**



న్యూఢిల్లీ,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికి శాంతి వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న 26వ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు సందర్భంగా సోమవారం రోజు మోదీ, పుతిన్ ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు తొలుత ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం భారత్- రష్యా సంబంధాలు, ఉక్రెయిన్ సంక్షోభం సహా పలు అంతర్జాతీయ అంశాలపై చర్చించారు.

మిగతా 12లో..



# అప్పును నెత్తిన పెట్టిన కేసీఆర్

**పదేళ్లలో అప్పులే తప్ప అభివృద్ధి ఏదీ**
**8.11 లక్షల కోట్లకు 90వేల కోట్లు వడ్డీల చెల్లింపు**
**మూసారాం బాగ్ బ్రిడ్జిని కూడా నిర్మించలేదు**
**తాము అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు**
**అంబర్‌పేటలో పదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు**
**అంబర్‌పేట సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**
**అందుబాటులోకి మూసారాంబాగ్ బ్రిడ్జ**
**ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో 16 మంది ముఖ్యమంత్రులు కలిసి 60 ఏళ్లకు పైగా పాలించినా రాష్ట్ర అప్పులు రూ.70 వేల కోట్లుగా ఉండేవని, కేసీఆర్ మాత్రం తొమ్మిదేళ్ల పాలనలో అప్పులను భారీగా పెంచారని ఆరోపించారు. రూ.70 వేల కోట్ల అప్పును రూ.8.11 లక్షల కోట్లకు తీసుకెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం ఆ అప్పులకు సంబంధించిన అసలు, వడ్డీ చెల్లింపుల కోసం ప్రతి నెలా భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తోందని

మిగతా 2లో..

నగరంలోని ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎప్పికప్పుడూ కొత్త నిర్మాణాలు చేపడుతూనే ఉంది. ఇందులో భాగంగానే తాజాగా మరో కొత్త ఫ్లైఓవర్‌ను పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. మూసారాంబాగ్ -- అంబర్‌పేట్ మధ్య మూసీ నదిపై కొత్తగా నిర్మించిన హైలెవల్ బ్రిడ్జ్‌ను సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ఉన్న పాత వంతెన శిథిలావస్థకు చేరడంతో, దానికి పక్కనే అంతకంటే ఎక్కువ ఎత్తులో రూ.52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవుతో ఈ బ్రిడ్జిని నిర్మించారు. తాజాగా ఈ బ్రిడ్జ్ అందుబాటులోకి రావడంతో మూసారాంబాగ్ -- అంబర్‌పేట్ పరిసర ప్రాంతాల ప్రజలకు భారీ ఊరట కలగనుంది. ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు ప్రయాణ సమయం కూడా ఆదా కానుంది.

## కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

**వేయి రోజుల్లో కెసిఆర్‌కు కోటి 24లక్షల 40వేల జీతభత్యాలు**
**ఆందోళనలకు పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): కేసీఆర్ 1000 రోజుల్లో కోటి 24 లక్షల 40 వేల రూపాయలు జీతం తీసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఆయనకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బు÷-లలెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన

మిగతా 2లో..

# ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

- 22ఎతో ప్రజలను కాల్చుకు తింటున్నారు
- ఇబ్బంది పడుతున్న దాదాపు 50 లక్షల మంది
- సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా



సిద్ధిపేట,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి

మిగతా 12లో..

## దేశ జీడీపీ 7.8 శాతం వృద్ధి నమోదు

**అంతర్జాతీయ వ్యతిరేకతల మధ్య వృద్ధిరేటు**
**హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



న్యూఢిల్లీ,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారతదేశ జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నమోదైన 6.9 శాతం వృద్ధితో పోలిస్తే.. తాజా వృద్ధి రేటు భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతను మరోసారి చాటిచెప్పింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, చమురు ధరల్లో ఒడిదుడుకులు, సప్లై చైన్ సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ ఇంతటి వృద్ధిని సాధించడం అసాధారణ విజయం. ఇది ప్రధాని మోదీ దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న

మిగతా 2లో..



## గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

**ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో కీలక ఒప్పందాలు**
**'తెలంగాణ రైజింగ్'కు మరో ముందడుగు**

హైదరాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌ను దేశంలోనే అతి పెద్ద గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం బ్రిటన్, అమెరికాలో పర్యటించింది. ఆగస్టు 19 నుంచి 29 వరకు జరిగిన ఈ పర్యటనలో పలు ప్రముఖ విశ్వవిద్యాలయాలతో కీలక చర్చలు జరిగాయి. పలు ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు, లెటర్ ఆఫ్ ఇంటెంట్‌లు సైతం కుదిరాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ వైస్ చైర్‌పర్సన్ శాంతకుమారి, ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-ఆఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో..

## ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

**గ్లోబల్ సమ్మిట్ కు పకడ్బందీగా ఏర్పాట్లు.**
**ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ప్రారంభించండి**
**సీనియర్ అధికారులతో వివిధ కమిటీల ఏర్పాటు**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు**

హైదరాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా

మిగతా 2లో..

## యూత్ కాంగ్రెస్ నేతల దాడి హేయం

**బిజెపి కార్యాలయం రక్షణపై పోలీసుల నిర్లక్ష్యం**
**మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్**

హైదరాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

మిగతా 2లో..

## ప్రేమ విఫలమై కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో దారుణం జరిగింది. అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్ నిభాష్ ఆత్మహత్య చేసుకున్నాడు. లవ్‌ఫెయిల్యూర్‌నే బలవన్మరణానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ తిరుమలనగర్‌లో నివాసం ఉంటున్న నిభాష్ (25) పెట్లబుర్జులో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. అయితే ఆమె కుటుంబసభ్యులు పెళ్లికి నిరాకరించారు.

మిగతా 2లో..

## తెలంగాణ కోసం కష్టపడ్డ నన్నే గెంటేశారు

**శకుని పాత్ర పోషించిన వేముల ప్రశాంతరెడ్డి**
**జీవితంలోల ఎవరిని క్షమించినా ప్రశాంత్‌ను క్షమించను**
**కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నం**
**నాలుగేళ్లు ఇడి, సిబిఐ కేసులతో జైలులో పెట్టారు**
**నిప్పులా తిరిగి వచ్చానని భావోద్వేగానికి గురి**
**నిజామాబాద్ పాంచజన్య సభలో కవిత విమర్శలు**

నిజామాబాద్,ఆగస్ట్31(ప్రజాజ్యోతి): తెలంగాణ కోసం కష్టపడ్డ తనను అన్యాయంగా బయటకు గెంటేశారని, ఎంతో కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చేలా చేసిన సొంత పార్టీలోనే నాకు స్థానం లేకుండా పోయిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తాను ఏ తప్పు చేయకున్నా తిహార్ జైలులో పెట్టారని అన్నారు. తండ్రిని బిడ్డను వేరుచేయడంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిదే మొదటి పాత్ర అని ఆమె దుయ్యబట్టారు. ఆయన శకుని పాత్ర పోషించినట్లు ఆరోపించారు. నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సభలో కవిత మాట్లాడుతూ కంటతడి పెట్టారు. హరీశ్‌రావునో, సంతోష్‌రావునో క్షమిస్తానేమో గానీ.. ప్రశాంత్‌రెడ్డిని మాత్రం క్షమించను. ఆయనకు నా ఉసురు తగులుతుంది. ప్రశాంత్‌రెడ్డిని కేసీఆర్ కుమారుడిలా చూసుకుంటే.. ఆయన మా మధ్య చిచ్చుపెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం

మిగతా 12లో..



# సంపాదకీయం

## హిమాలయాల్లోవాటర్ బాంబ్స్!

నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు మరోసారి హిమాలయ ప్రాంతాల్లోని హిమానీనద సరస్సులపై ఆందోళనలను పెంచాయి. ముఖ్యంగా భారత్ ఎగువన హిమాలయాల్లో హిమానీ నదాల పరిస్థితిపై ఆందోళన కలుగుతోంది. మనదేశంలో అలాంటి ఉపద్రవమే జరిగితే పలు రాష్ట్రాలు కొట్టుకుపోక తప్పదు. హిమానీనదాల కరిగే ప్రక్రియలో ఏర్పడే సరస్సుల్లో భారీ మొత్తంలో నీరు నిల్వ ఉ ంటుంది. వీటిని నియంత్రించే సహజ మంచు, రాళ్లు లేదా మట్టి అడ్డుకలు బలహీనపడితే ఒక్కసారిగా నీరు బయటకు దూసుకెళ్లే ప్రమాదం ఉంటుంది. భారీ వర్షాలు, హిమానీనదాలు కరుగుడం, కొండచరియలు విరిగిపడటం, భూకంపాలు వంటి కారణాలతో సరస్సు అడ్డుకలు తెగిపోతే దిగువ ప్రాంతాలకు ఒక్కసారిగా భారీగా నీరు, బురద, రాళ్లు, మట్టి కొట్టుకురావచ్చు. అందుకే ప్రమాదకర హిమానీనద సరస్సులను నిపుణులు కొన్నిసార్లు 'వాటర్ బాంబ్స్'గా అభివర్ణిస్తారు. నేపాల్‌లో జరిగిన వరదలు హిమాలయ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాలు ఎంత వేగంగా భారీ విపత్తులుగా మారగలవో మరోసారి చూపిస్తున్నాయి. ముఖ్యంగా హిమానీనద సరస్సుల సంఖ్య, వాటి నీటి నిల్వ సామర్థ్యం, వాతావరణ మార్పుల ప్రభావం, పర్వత ప్రాంతాల్లో పెరుగుతున్న నిర్మాణాలు వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. హిమాలయాల్లోని హిమానీనద సరస్సుల ప్రమాదాన్ని నిర్లక్ష్యం చేస్తే, పర్వత ప్రాంతాలతో పాటు దిగువ మైదాన ప్రాంతాల్లోనూ భారీ వరదలు సంభవించే అవకాశం ఉంది. అందుకే ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, ఉపగ్రహ పర్యవేక్షణ, ప్రమాద మ్యాపింగ్, శాస్త్రీయ ఇంజనీరింగ్ చర్యలు అత్యంత కీలకంగా మారుతున్నాయి. నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో హిమానీనదం విస్ఫోటనం కారణంగా భోటేకోశీ, త్రిశూలి నదుల్లో భారీగా వరదలు సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనతో మధ్య నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న భారీ వర్షాలు, టిబెట్‌లో నదీ మూల ప్రాంతానికి సమీపంలో కొత్తగా తాత్కాలిక సరస్సు ఏర్పడటంతో భోటేకోశీ నదిలో నీటిమట్టం మళ్లీ పెరిగినట్లు సమాచారం. దీంతో దిగువ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తత ప్రకటించారు. నేపాల్‌లో జరిగిన ఈ ఘటనతో ఇప్పుడు భారత హిమాలయ ప్రాంతాల్లో ఉన్న హిమానీనద సరస్సుల భద్రతపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ నేషనల్ సలహాదారు ఒకరు తెలిపిన వివరాల ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలోని 11 నదీ పరీవాహక ప్రాంతాల్లో సుమారు 28,000 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వాటిలో దాదాపు 7,500 సరస్సులు భారతదేశంలోనే ఉ న్నట్లు అంచనా. ఒక్క గంగా నదీ పరీవాహక ప్రాంతంలోనే 4,700కు పైగా హిమానీనద సరస్సులు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే వీటిలో కొన్ని సరస్సులు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 195 నుంచి 200 సరస్సులను అధిక ప్రమాదం ఉన్న సరస్సులుగా గుర్తించినట్లు సమాచారం. నేపాల్‌లోని ఘటనలో సహజ పరిస్థితులతో పాటు మానవ కార్యకలాపాలు కూడా నష్టాన్ని పెంచినట్లు నిపుణులు పేర్కొంటున్నారు. టిబెట్, నేపాల్‌లోని పర్వత ప్రాంతాల్లో పర్యావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడం, నదుల సహజ ప్రవాహ ప్రాంతాల్లో నివాసాలు ఏర్పడటం వంటి కారణాలు ప్రమాద తీవ్రతను పెంచే అవకాశం ఉ ంది. అదేవిధంగా, ఇజీస చిజీసనితినిణ ÷ూబబిఖీప (ఇచా) సకాలంలో పనిచేయకపోతే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు తగినంత సమయం లభించదు. దీంతో ప్రాణ, ఆస్తి నష్టం మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. భారత హిమాలయ ప్రాంతంలోని ప్రమాదకర హిమానీనద సరస్సులు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. హిమాలయ ప్రాంతాల్లోని సరస్సులు పొంగిపొర్లితే ప్రభావం కేవలం పర్వత ప్రాంతాలకే పరిమితం కాకపోవచ్చు. భారీ మొత్తంలో నీరు, మట్టి, రాళ్లు దిగువకు ప్రవహించి నదుల నీటిమట్టాన్ని ఒక్కసారిగా పెంచవచ్చు. ప్రత్యేకంగా నేపాల్ లేదా సిక్కిం ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తే కోసి, గండక్, తీస్తా వంటి నదుల ద్వారా నీరు దిగువ మైదాన ప్రాంతాలకు చేరే ప్రమాదం ఉంటుంది. దీంతో ఉత్తర బీహార్‌లోని సుపాల్, సహర్సా, మధుబని, చంపారన్ వంటి ప్రాంతాలు, అలాగే ఉత్తర బెంగాల్‌లోని జల్పైగురి, సిలిగురి, డార్జిలింగ్ టెరాయ్ ప్రాంతాల్లో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. ప్రమాదకర సరస్సులను పర్యవేక్షించేందుకు అధికారులు పలు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. ధిక ప్రమాదం ఉన్న సరస్సుల చుట్టూ ప్రమాద ప్రాంతాలను గుర్తించి, అక్కడ కొత్త నిర్మాణాలు, నివాసాలను నియంత్రించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సరస్సుల్లోని నీటిని సురక్షితంగా బయటకు పంపేందుకు చెక్‌డ్యామ్‌లు, డ్రైనేజీ వ్యవస్థలు, నీటి మళ్లింపు నిర్మాణాలు వంటి చర్యలను పరిశీలిస్తున్నారు. అధిక ప్రమాదం ఉన్న సరస్సుల్లో ఆటోమేటిక్ ముందస్తు హెచ్చరిక సెన్సార్లను ఏర్పాటు చేసే ప్రణాళికలు ఉన్నాయి. నీటి మట్టం, ఉష్ణోగ్రత, ఇతర మార్పులను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఉపగ్రహ పర్యవేక్షణ ద్వారా సరస్సుల పరిమాణం, నీటి మట్టం, పరిసర ప్రాంతాల్లో మార్పులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అధిక ప్రమాదం ఉన్న హిమానీనద సరస్సుల వద్ద రాబోయే రెండేళ్లలో ఆటోమేటిక్ ముందస్తు హెచ్చరిక సెన్సార్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఇలాంటి వ్యవస్థలు పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వస్తే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి దిగువ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం, అవసరమైతే ఖాళీ చేయించడం సులభమవుతుంది.

## కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

మొదటిపేజీ తరువాయి..

రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంబర్‌పేట సభలో సిఎం మాట్లాడుతూ కేసీఆర్‌కు.. నాకు పోలిక ఏంటి..? కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులు, బంధువులకు పదవులు కట్టబెట్టారు. నేను సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చాం. దేశంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత వైఫల్యం చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. పదేళ్లలో మీరు ఏం చేశారో.. రెండున్నరేళ్లలో.. మేం ఏం చేశామో అసెంబ్లీలో చర్చకు సిద్ధం. ఈ వెయ్యి రోజుల్లో జనం కోసం కేసీఆర్ ఒక్కసారైనా బయటకు వచ్చారా? ఈ వెయ్యి రోజుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత రూ.22.24 కోట్ల ప్రభుత్వ వేతనం తీసుకున్నారు. రేపటి నుంచి 6 రోజులపాటు ప్రధాన ప్రతిపక్ష నేత రాజీనామా చేయాలంటూ ఆందోళనలు చేయాలి.' అని ప్రతిపక్ష నేతపై సీఎం రేవంత్ ఘాటైన విమర్శలు చేశారు. ఉస్మానియా ఆసుపత్రిని 2 వేల పడకలతో కడుతున్నాం. వచ్చే ఏడాదిలో ప్రారంభిస్తాం. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రిచెన్నారెడ్డి పేరు, అల్వాల్‌లో ఉన్న టిమ్స్‌కు టి.అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, వరంగల్‌లో ఉన్న టిమ్స్‌కు ప్రొ.జయశంకర్ పేరు పెడతాం. బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన చేస్తే.. 100 ఏళ్లలో మళ్లీ కులగణన చేసేందుకు ఈ దేశంలో ఏ నాయకుడు ధైర్యం చేయలేదు. జనగణన, కులగణన చేస్తారా లేదా గద్దె దిగుతారా అని తెలంగాణ సమాజం ప్రధాని మోదీకి సవాల్ విసిరిందన్నారు.

## దేశ జీడీపీ 7.8 శాతం వృద్ధి నమోదు

మొదటిపేజీ తరువాయి..

సమర్థవంతమైన విధానాలపై ప్రజలు, వ్యాపారవేత్తలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. అన్ని ప్రధాన రంగాల్లో ఆర్థిక వృద్ధి విస్తృతంగా కనిపించడం సానుకూల పరిణామం. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 3.6 శాతం వృద్ధి సాధించడంతో ప్రైమరీ సెక్టార్ (వ్యవసాయం, మత్స్యరంగం, మైనింగ్, అటవీ సంపద) సానుకూల వృద్ధిని సాధించింది. అదే సమయంలో సెకండరీ సెక్టార్ (తయారీ, నిర్మాణ, విద్యుత్ రంగాలు) 8.6 శాతం, తృతీయ రంగం (రిటైల్ దుకాణాలు, బ్యాంకింగ్, విద్య, వైద్యం, రవాణా మొదలైనవి) 10 శాతం వృద్ధిని నమోదు చేయడం గొప్ప విషయం. ముఖ్యంగా ఫై÷నాన్షియల్, రియల్ ఎస్టేట్, ఐటీ, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగాలు 12.1 శాతం వృద్ధిని నమోదు చేయడం భారత సేవా రంగం ఎంత పటిష్టంగా ఉందో తెలియజేస్తోంది. వ్యవసాయ రంగం దూసుకెళ్తున్న తీరు ఆశాజనకంగా ఉంది. ఎల్‌నినో వంటి వాతావరణ సవాళ్లు ఉన్నప్పటికీ గతేడాదితో సమానంగా సాగు ఉండటం సానుకూల పరిణామం.

# అప్పును నెత్తిన పెట్టిన కేసీఆర్



మొదటిపేజీ తరువాయి..

అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కారణంగా ఏడాదికి సుమారు రూ.90 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న సమయంలోనే డిసెంబర్ 7న ప్రభుత్వం తమ చేతుల్లోకి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం తమపై భారీగా ఆర్థిక భారాన్ని మోపి వెళ్లిందని విమర్శించారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సిఎం మాట్లాడారు. అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయిందన్నారు. కానీ తాము రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలన్నారు. హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదని ఎద్దేవా చేశారు. మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉ ందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై కూడా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రిటైర్మెంట్ బకాయిల రూపంలో రూ.6 వేల కోట్లను వంద రోజుల్లో చెల్లించామని తెలిపారు.కేసీఆర్ హయాంలో నిలిచిపోయిన పీఆర్సీని తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధ రించామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని రేవంత్ తెలిపారు. 32 నెలల్లో ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ ఆర్టీసీకి ఆర్థిక నష్టం రాకుండా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తోందని వివరించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 2024 జనవరి 1 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని సీఎం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గతంలో ఆరు నెలల పాటు జీతాలు ఆలస్యమయ్యేవని, ఇప్పుడు ఐదో తేదీకే జీతాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్మెంట్ వయసు పెంపు, రూ.8 వేల కోట్ల బకాయిల భారాన్ని కూడా గత ప్రభుత్వం తమపై వదిలి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులు గత పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను పోల్చి చూడాలని సూచించారు.

# గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

కె. రామకృష్ణరావు, సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్ తదితర ఉ న్నతస్థాయి అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, తయారీ రంగాల్లో ఇప్పటికే హైదరాబాద్ కీలక కేంద్రంగా ఉంది. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లోనూ నగరం వేగంగా ఎదుగుతోంది. ఈ బలాన్ని మరింత పెంచేలా ప్రపంచంలోని ప్రముఖ విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమెరికాలోని ప్రముఖ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, ఇంగ్లండ్‌లోని 17 స్వతంత్ర విద్యాసంస్థల సమాఖ్య అయిన యూనివర్సిటీ ఆఫ్ లండన్? భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నాయి. నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించడం గమనార్హం. యూనివర్సిటీ ఆఫ్ లండన్ కూడా త్వరలో హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. ప్రపంచ ప్రఖ్యాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (÷ూక్షం÷ూ) ప్రతినిధులతో తెలంగాణ బృందం విస్తృతంగా చర్చలు జరిపింది. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయడం, పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానం పెంచడం, బోధనా పద్ధతులను మెరుగుపరచడం, కొత్త తరహా తరగతి గది విధానాలను తీసుకురావడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సంస్థలు తమ బృందాలను హైదరాబాద్‌కు పంపించి ఇక్కడ విద్యా కేంద్రాల ఏర్పాటు అవకాశాలను పరిశీలించేందుకు అంగీకరించాయి. తమ అధ్యాపకులు హైదరాబాద్‌లో ఉ ండి విద్యా కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలించనున్నాయి. ÷-రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ కూడా హైదరాబాద్‌లో స్వల్పకాలిక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు నిర్వహించేందుకు అంగీకరించింది. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు, కార్పొరేట్ సంస్థల సీనియర్ అధికారుల కోసం ఈ కోర్సులను డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించనున్నారు. తెలంగాణ రైజింగ్ బృందం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఓఎ÷), లండన్ బిజినెస్ స్కూల్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, ఇంపీరియల్ కాలేజ్ లండన్ ప్రతినిధులు, ఉన్నతాధికారులు, సీనియర్ అధ్యాపకులతో చర్చలు జరిపింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో రాష్ట్రంలో సంయుక్త పరిశోధనా కేంద్రాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి. ÷-రిటన్, అమెరికా పర్యటన ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశమై పర్యటనలో జరిగిన చర్చలు, సాధించిన పురోగతిని సమీక్షించారు. ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్ ఏర్పాటును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, పాఠశాలలను హైదరాబాద్‌కు తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయడంతో పాటు.. ప్రపంచస్థాయి విద్యాసంస్థల సర్టిఫికెట్ కోర్సులు, ప్రత్యేక కోర్సులు హైదరాబాద్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను త్రి-ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మా లక్ష్యానికి ఈ పర్యటన పెద్ద బలం ఇచ్చింది. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న మధ్యంతర లక్ష్యానికీ ఇది ఉపయోగపడుతుంది. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలతో ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు, లెటర్ ఆఫ్ ఇంటెంట్‌లు కుదరడం చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. తెలంగాణ యువత, పిల్లలకే కాకుండా దేశంలోని విద్యార్థులకు కూడా ప్రపంచస్థాయి విద్య అందేలా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌కు నేనే నాయకత్వం వహిస్తాను' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదివి యువత ప్రపంచస్థాయిలో మంచి నిపుణులుగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాన్ని సాధించడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మెరికా పర్యటనలో తెలంగాణ బృందం నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ యూనివర్సిటీ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ చర్చల అనంతరం పలు కీలక ఒప్పందాలు పూర్తయ్యాయి. భవిష్యత్తులో మరిన్ని ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్జీనియా టెక్ తెలంగాణలో పరిశ్రమలకు అవసరమైన, భవిష్యత్తు ఉద్యోగాలకు ఉపయోగపడే విద్యా విధానాలను తీసుకురావడంపై సహకరించనుంది. ÷ుద్యాశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పిల్లలు, యువతకు విద్య, నైపుణ్యాలు, క్రీడలను తన ప్రధాన ప్రాధాన్యాల్లో ఒకటిగా పెట్టుకున్నారు. నర్సరీ నుంచి కేజీ, ప్రాథమిక, హైస్కూల్ వరకు విద్యా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు నైపుణ్య శిక్షణ, క్రీడా విద్యను కూడా బలోపేతం చేస్తున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో భారీగా మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చుతున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ ఇప్పటికే నాలెడ్జ్ ఎకానమీలో మంచి స్థానం సంపాదించిందన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, పరిశోధన, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లలో హైదరాబాద్ ముందుందని చెప్పారు. టెక్నాలజీ, ఇంజినీరింగ్ కాలేజీలు, బిజినెస్ స్కూళ్లు, మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీల నుంచి మంచి విద్య పొందిన మానవ వనరులే హైదరాబాద్ అభివృద్ధికి ప్రధాన బలమన్నారు. హైదరాబాద్‌లో గ్లోబల్ నాలెడ్జ్ హబ్ ఏర్పాటైతే మరిన్ని గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు, కంపెనీలు తెలంగాణకు వచ్చే అవకాశం ఉ ందన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, పాలిటెక్నిక్ కాలేజీల ద్వారా నైపుణ్యం కలిగిన బ్లూ కాలర్ ఉద్యోగులను తయారు చేస్తామని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో తయారీ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ వైస్ చైర్‌పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి విద్యాసంస్థల స్వల్పకాలిక కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను హైదరాబాద్‌లో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రపంచస్థాయి విద్యను అందించేందుకు ఇన్‌స్టిట్యూట్‌లోని తరగతి గదులను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. నవంబర్ నుంచే హైదరాబాద్‌లోని ప్రజలు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉ ద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు ప్రపంచంలోని ప్రముఖ విద్యాసంస్థలు నిర్వహించే విద్యా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..

ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీ?పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలని అన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, మీడియా?కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయూ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి , వారితో సమావేశాలు నిర్వహించి సమ్మిట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపకల్పన ఉండాలని సూచించారు. సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో క్ట్యం÷న్ రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?2026పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసి సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వివిధ రంగాల్లో అభివృద్ధి అవకాశాలను ప్రచారంలో ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు. సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ రోజువారీ పురోగతి నివేదికను రూపొందించి తనకు అందజేయాలని ఎ÷-లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌ను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రతి కమిటీకి అప్పగించిన బాధ్యతలు, వాటి అమలు తీరు, పెండింగ్ అంశాలు, తీసుకోవాల్సిన తదుపరి చర్యలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. తెలంగాణను పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా ప్రపంచానికి పరిచయం చేసేలా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?2026ను నిర్వహించాలని, ఇందుకోసం ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఒకే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎ÷-లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫ్యూచర్ సిటీ సిఎండి శశాంక, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలు

మొదటిపేజీ తరువాయి..

సేవలు విస్తరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లలో ఏఆర్‌టీ, సరోగసీ చట్టాల అమలుపై కఠిన నిఘా ఉంచుతున్నట్లు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే సెంటర్లను ఉ పేక్షించబోమని హెచ్చరించారు. తెలంగాణలో 477 ఏఆర్‌టీ, సరోగసీ సెంటర్లు రిజిస్ట్రేషన్ చేయించు కున్నట్లు మంత్రి దామోదర వెల్లడించారు. 379 ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లలో తనిఖీలు చేశామని చెప్పారు. 50 చోట్ల డీవియేషన్స్ గుర్తించామని తెలిపారు. 2 సెంటర్ల రిజిస్ట్రేషన్లు రద్దు చేశామని.. 9 సెంటర్ల అనుమతులు తాత్కాలికంగా రద్దు చేశామని చెప్పుకొచ్చారు. ఫెర్టిలిటీ సేవల పేరుతో రోగులపై అనవసర ఆర్థిక భారం వద్దని అన్నారు. గాంధీ, పేట్లబురుజు ప్రభుత్వ ఐవీఎఫ్ సెంటర్ల పనితీరుపై మంత్రి సమీక్షించారు. రెండు ప్రభుత్వ ఐవీఎఫ్ సెంటర్లలో 39,802 మందికి ఫెర్టిలిటీ సేవలు అందిస్తున్నట్లు మంత్రి దామోదర తెలిపారు. 545 ఐవీఎఫ్ కేసులు, 521 ఐయూఐ ప్రక్రియలు పూర్తి చేసినట్లు వివరించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నుంచి జులై మధ్యలో హాస్పిటళ్ళు, స్కానింగ్ సెంటర్లలో 2,600 తనిఖీలు నిర్వహించామని తెలిపారు. లింగ నిర్ధారణకు పాల్పడే కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## శ్రీధర్ బాబుతో జర్మన్ ప్రతినిధి బృందం భేటీ

మొదటిపేజీ తరువాయి..

జర్మనీ కంపెనీలను ప్రోత్సహించాలని జీఐబీఏ ప్రతినిధులను మంత్రి కోరారు. తెలంగాణను సెమీ కండక్టర్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. సెమీ కండక్టర్స్, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. 'తెలంగాణ?జర్మనీ' లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. జర్మనీ, యూరప్ మార్కెట్లకు తెలంగాణ ఎగుమతులు సులభంగా చేరేలా ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, పెట్టుబడి ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి చెప్పారు. జర్మనీ టెక్నాలజీని తెలంగాణ టాలెంట్‌తో అనుసంధానిస్తామని వెల్లడించారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్?2026'పై జర్మనీ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్?2026 నిర్వహిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## ప్రేమ విఫలమై కానిస్టేబుల్ ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

దీంతో నిభాష్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలోనే రాత్రి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉ రివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకుముందు ఈ విషయాన్ని వాట్సాప్‌లో తన స్నేహితులకు సమాచారం అందించాడు. అయితే ఉదయం స్నేహితులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించగా.. నిభాష్ విగతజీవిగా కనిపించాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ నేతల దాడి హేయం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా? అని నిలదీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా? అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా? అని బండి సంజయ్ మండిపడ్డారు. భాగ్యనగరం నడిబొడ్డున ఉన్న జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు? అని నిలదీశారు. పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా.... తాము తలుచుకుంటే బయట తిరగలేరని బండి సంజయ్ హెచ్చరించారు. ఈ ఘటనకు కారణమైన వారిని అరెస్ట్ చేసి చట్టం ముందు సాయంత్రంలోపు నిలబెట్టాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. బీజేవైఎం కార్యకర్తలు తలుచుకుంటే యూత్ కాంగ్రెస్ నేతలు బయట తిరగలేరని మందలించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ నాయకత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ కార్యాలయాలను బీజేపీ శ్రేణులు దిగ్బంధిస్తారని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ ఆఫీస్‌పై చేసిన దాడిపై తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి ఆరా తీశారు. బీజేపీ ఆఫీస్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేసి, కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులను వివరణ కోరారు. తక్షణమే ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# పూలాజీ బాబా బాటలో సన్మార్గ సమాజం : సర్పంచ్ మొహోర్లే బాపూజీ

• సరండిలో ఘనంగా 102వ జయంతి వేడుకలు.. ఆధ్యాత్మిక చైతన్యానికి నాంది
• మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం.. వ్యసనాలకు దూరంగా ఉండాలనే సందేశం



**ఆసిఫాబాద్ ఆర్సీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** ఆధ్యాత్మికతతో పాటు మానవతా విలువలను ప్రజల్లో పెంపొందించేందుకు శ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా చేసిన కృషిని స్మరించుకుంటూ వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ పరిధిలోని సరండి గ్రామంలోని బాబా ధ్యాన కేంద్ర మందిరంలో 102వ జయంతి వేడుకలను భక్తులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. సరండి గ్రామంలోని శ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా ధ్యాన కేంద్రం మందిరం వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. జయంతి సందర్భంగా ధ్యాన కేంద్రం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. బాబా బోధనలు, ఆధ్యాత్మిక సేవలను స్మరించుకుంటూ భక్తులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూలాజీ బాబా చూపిన మార్గం, ఆయన ప్రజలకు అందించిన సందేశాలు, సమాజంలో తీసుకువచ్చిన మార్పు వంటి అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి.

**ప్రజల జీవితాల్లో మార్పే లక్ష్యం :** ఈ సందర్భంగా సరండి గ్రామ సర్పంచ్ మొహోర్లే బాపూజీ మాట్లాడుతూ.. పూలాజీ బాబా ఆధ్యాత్మిక బోధనల ప్రధాన ఉద్దేశం ప్రజల జీవితాల్లో మంచి మార్పు తీసుకురావడమేనని అన్నారు. ముఖ్యంగా గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు ఆయన చేసిన కృషి ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. సమాజంలో ప్రజలను భయాందోళనలకు గురిచేసే మూఢనమ్మకాలు, మంత్రాలు, బాణామతి వంటి వాటిని నమ్మవద్దని బాబా ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. మనిషి తనలోని ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని, శ్రమను నమ్ముకుని, మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని బాబా సూచించారని అన్నారు. మూఢనమ్మకాల నిర్మూలనకు బోధనలు

ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందని పూలాజీ బాబా విశ్వసించారని సర్పంచ్ తెలిపారు. అర్థం కాని విషయాల పట్ల భయపడకుండా వాటిని వివేకంతో పరిశీలించే విధంగా ప్రజలకు ఆయన బోధనలు అందించారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ఆధ్యాత్మిక మార్గాన్ని చూపడంతో పాటు వారి జీవన విధానంలో సానుకూల మార్పు తీసుకురావడానికి బాబా చేసిన కృషి గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతను ప్రజల నిత్యజీవితంలో ముడిపెట్టి, మంచితనం, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు.

**చెడు అలవాట్లకు స్వస్తి :** వ్యసన విముక్తి విషయంలోనూ పూలాజీ బాబా బోధనలు ఎంతో ప్రభావం చూపాయని సర్పంచ్ బాపూజీ అన్నారు. మద్యం, పొగతాగడం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని బాబా నిరంతరం ప్రజలకు సూచించారని తెలిపారు. ఆయన ప్రవచనాల స్ఫూర్తితో అనేకమంది తమ చెడు అలవాట్లను వదులుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ఎంచుకున్నారని అన్నారు. శాఖాహారం, ధ్యానం, నియమ నిష్ఠలు, సత్ప్రవర్తన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా కుటుంబాల్లో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని బాబా బోధించారని పేర్కొన్నారు.

**కుటుంబ వ్యవస్థకు విలువలు :** ఒక వ్యక్తిలో మార్పు వస్తే దాని ప్రభావం కుటుంబంపై, కుటుంబంలో మార్పు వస్తే దాని ప్రభావం సమాజంపై పడుతుందని పూలాజీ బాబా బోధనలు తెలియజేస్తాయని సర్పంచ్ అన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, గౌరవం, పరస్పర సహకారం ఉండాలని, సమాజంలోని ప్రతి ఒక్కరినీ సోదరభావంతో చూడాలని ఆయన సందేశం ఇచ్చారని తెలిపారు. ప్రస్తుత తరంలో ఆధ్యాత్మిక చింతనతో పాటు నైతిక విలువలను పెంపొందించడం అవసరమని అన్నారు. పెద్దలు తమ ఆచరణ ద్వారా యువతకు, పిల్లలకు మంచి మార్గాన్ని చూపాలని సూచించారు. సరిహద్దులు దాటి విస్తరించిన సందేశం పూలాజీ బాబా ఆధ్యాత్మిక బోధనలు తెలంగాణ ప్రాంతానికే పరిమితం కాకుండా మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లోని ప్రజలను కూడా ప్రభావితం చేశాయని సర్పంచ్ తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆయన బోధనల స్ఫూర్తితో ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నారని పేర్కొన్నారు. ప్రాంతాలు, భాషలు వేరైనా మానవత్వం ఒక్కటేననే భావనను బాబా ప్రజల్లో బలంగా నాటారని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆయన చూపిన మార్గం ఆదర్శనీయమని తెలిపారు. ఆధ్యాత్మికత అంటే ఆచరణ పూలాజీ బాబా బోధనలను కేవలం వినడం లేదా జయంతి సందర్భంగా స్మరించుకోవడం మాత్రమే కాకుండా వాటిని జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ అన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా జీవించడం, అవసరంలో ఉన్నవారికి చేతనైన సహాయం చేయడం, నిజాయితీగా పనిచేయడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం వంటి మంచి లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. మనిషి తన కష్టాన్ని తాను నమ్ముకుని ముందుకు సాగాలని, తాను అనుకున్న లక్ష్యాలను సాధించగలననే విశ్వాసంతో నిరంతరం కృషి చేయాలని తెలిపారు. కష్టానికి ప్రత్యామ్నాయం లేదనే భావనతో పనిచేస్తే జీవితంలో మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు.

**మానవ సేవయే మాధవ సేవ :** పూలాజీ బాబా బోధనల్లో మానవ సేవకు ప్రత్యేక స్థానం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. మానవ సేవయే మాధవ సేవ అనే భావనతో ప్రతి ఒక్కరూ తోటి మనిషికి అండగా నిలవాలని బాబా సూచించారని అన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారు, ఇబ్బందుల్లో ఉన్నవారు, అవసరమైన వారికి తమకు సాధ్యమైన మేరకు సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని తెలిపారు. సేవాభావంతో పనిచేసే సమాజమే బలమైన సమాజంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు.

**యువతకు బాబా బోధనలు అవసరం :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రమశిక్షణ, సమాజ సేవ వంటి సానుకూల అంశాల వైపు దృష్టి సారించాలని సర్పంచ్ సూచించారు. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, మంచి ఆలోచనలతో ముందుకు సాగేందుకు పూలాజీ బాబా బోధనలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బాబా సందేశాలను కొత్త తరానికి అర్థమయ్యే విధంగా అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాబా ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తరతరాలకు అందించాల్సిన వారసత్వం మహనీయులు సమాజానికి అందించిన బోధనలు కాలం గడిచినా మరుగున పడకుండా భవిష్యత్ తరాలకు చేరేలా చేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్ బాపూజీ అన్నారు. పూలాజీ బాబా చూపిన ఆధ్యాత్మిక మార్గం, మానవతా దృక్పథం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన చైతన్య కార్యక్రమాలు, వ్యసన విముక్తికి ఇచ్చిన ప్రాధాన్యం వంటి అంశాలను యువతకు తెలియజేయాలని సూచించారు. జయంతి వేడుకలు ఒకరోజు కార్యక్రమంగా ముగిసిపోకుండా బాబా ఆశయాలను నిత్యజీవితంలో పాటించేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుటుంబం నుంచి సమాజం వరకు మంచి మార్పు రావాలంటే ప్రతి వ్యక్తి తన బాధ్యతను గుర్తించి నడుచుకోవాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు పూలాజీ బాబా 102వ జయంతి సందర్భంగా సరండి ధ్యాన కేంద్రం వద్ద గ్రామస్తులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో సందడి నెలకొంది. బాబా ఆధ్యాత్మిక సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు బాబా చూపిన సన్మార్గాన్ని జీవితంలో కొనసాగించాలని ఆకాంక్షించారు. పూలాజీ బాబా బోధనలు వ్యక్తిగత జీవితానికి మాత్రమే కాకుండా సమాజ శ్రేయస్సుకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, మానవత్వం, సేవాభావం, క్రమశిక్షణ, మంచి నడవడి వంటి విలువలను సమాజంలో మరింత విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సరండి గ్రామంలో జరిగిన 102వ జయంతి ఉత్సవాలు పూలాజీ బాబా ఆధ్యాత్మిక సందేశాలను మరోసారి ప్రజలకు గుర్తుచేసే వేదికగా నిలిచాయి. బాబా చూపిన సన్మార్గంలో నడుస్తూ సమాజంలో ఐక్యత, మానవత్వం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

**భక్తులు భజనలు, ప్రార్థనల్లో పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు :**
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మొహోర్లే బాపూజీ చిన్నారులతో కలిసి పూలాజీ బాబా బోధనలను వివరించారు. చిన్నారులకు సులభంగా అర్థమయ్యే విధంగా భక్తి, సేవ, సత్ప్రవర్తన, మంచితనం వంటి విలువలను వివరించారు. చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తూ ఆధ్యాత్మిక భావాన్ని కల్పించడంతో కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

చిన్నారులు కూడా ఆసక్తిగా బాబా బోధనలను విని, భక్తి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లల్లో చిన్ననాటి నుంచే మంచి ఆలోచనలు, ఆధ్యాత్మిక భావనలు, మానవతా విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సర్పంచ్ బాపూజీ పేర్కొన్నారు. పూలాజీ బాబా చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజంలో శాంతి, సోదరభావం, సేవా తత్వం పెంపొందుతాయని తెలిపారు.

**అరటిపండ్లు,ప్రసాదం పంపిణీ :** గ్రామస్తులు, భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించారు. జయంతి వేడుకలతో సరండి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలను, ముఖ్యంగా చిన్నారులను భక్తి మార్గం వైపు ఆకర్షించేలా సాగింది. పూలాజీ బాబా జయంతిని ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఆయన సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## సంచార తెగల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 31, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంచార జాతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వెనుకబడిన సంచార, విముక్త తెగల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సంచార జాతుల పిల్లలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వాలు అందించే పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. సంచార జాతుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజంలో వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమారి గ్రామంలో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ



**నేరడిగొండ, ఆగష్టు 31 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో ఓటర్ల ప్రత్యేక సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా తప్పులుగా నమోదైన ఓటర్లకు నోటీసులు జారీ చేసి పంపిణీ చేశారు. పోలింగ్ బూత్ నంబర్లు 277, 299 పరిధిలో మొత్తం 187 మంది ఓటర్ల వివరాల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించి వారికి నోటీసులు అందజేశారు.ఎస్ ఐ ఆర్ ఫారాల్లో పుట్టిన తేదీ, చిరునామా తదితర వివరాలు ఆధార్ కార్డు లేదా ఇతర ధ్రువపత్రాల్లో ఉన్న వివరాలతో సరిపోలకపోవడంతో నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ వివరాలను సరిచేసుకునేందుకు ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, పాస్‌పోర్ట్, చిరునామా ధ్రువీకరణ పత్రం, అటవీ హక్కుల పత్రం తదితర ఆధారాలను సమర్పించాలని సూచించారు. సంబంధిత ధ్రువపత్రాలను బిఎల్ఓకు అందజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఎల్ఓ రాజు, బిఎల్ఎ-2 మందుల రమేష్, వార్డు సభ్యులు తెడ్డోజి లలిత, బ్రహ్మయ్య, స్వామి, రమేష్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం -పురుడు పోసిన సిబ్బంది



**జన్నారం, ఆగస్ట్ 31 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం కవ్వాల్ గ్రామపంచాయతీ పరిధిలోని హాస్టల్ తండాకు చెందిన కొమురె అనసూయ పురిటి నొప్పులతో బాధపడుతూ 108కి సమాచారం అందించగా దండేపల్లి అంబులెన్స్‌కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది ఉటా కొట్టిన హాస్టల్ తండా గ్రామానికి చేరుకొని పురిటి నొప్పులతో బాధపడుతున్న అనసూయకు అంబులెన్స్‌లో కాన్పు నిర్వహించగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలకు ప్రథమ చికిత్స అందించి అనంతరం జన్నారం ప్రాథమిక ఆసుపత్రికి తరలించామని, తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి మహేందర్ గౌడ్, పైలట్ మహేందర్ తెలియజేశారు. అంబులెన్స్ లోనే పురుడు పోసిన సిబ్బందిని అభినందించారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి







### జిల్లా అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 31, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం



**మంచిర్యాల, 31, ఆగస్టు (ప్రజాజ్యోతి) :**తమ కుటుంబ క్షేమం కంటే సమాజ క్షేమానికే ప్రాధాన్యతనిస్తూ నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం పోలీస్ అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయిస్తూ సంతోషకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సోమవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సన్మానించారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఎం. రవీందర్, ఎస్ఐ; బసవ దీపక్, ఏఎస్ఐ; దుంపల కొమురయ్య, ఏఎస్ఐ; చిలుముల మధునయ్య, హెడ్ కానిస్టేబుల్‌లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. కొన్ని సందర్భాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించారని కొనియాడారు. వారి సేవలు, అంకితభావం రాబోయే తరాల పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం అధికారులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిత్యం యోగా, వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ సుఖసంతోషాలతో జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ రమేష్, సీసీ సందీప్‌తో పాటు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ బిడ్డా అర్ధాకలితో బడికి వెళ్లకూడదన్నదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ సంకల్పం

- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు
- మంచిర్యాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టిక అల్పాహారం
- సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ప్రారంభించిన కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు








**మంచిర్యాల, 31,ఆగస్టు (ప్రజాజ్యోతి) :** ఏ బిడ్డా అర్ధాకలితో బడికి వెళ్లకూడదన్నదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ సంకల్పం అని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు అన్నారు . మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో ఉన్న పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కిచెన్‌ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ఈ కేంద్రీకృత వంటశాలను అత్యాధునిక సాంకేతికతతో, పరిశుభ్రమైన వాతావరణంలో ఏర్పాటు చేశారు. ఈ కిచెన్ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించనున్నారు. అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అత్యాధునిక సాంకేతికత, పరిశుభ్రమైన వాతావరణంలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దీని ద్వారా వేలాది మంది విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందడం సంతోషకరమైన విషయమని అన్నారు. "ఏ బిడ్డా అర్ధాకలితో బడికి వెళ్లకూడదన్నదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ సంకల్పం. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు. మానవ వనరులే రాష్ట్ర సంపద. సానబెట్టిన వజ్రాల్లా ప్రతి విద్యార్థిని తీర్చిదిద్ది ప్రపంచానికి దిశానిర్దేశం చేసే స్థాయికి తీసుకెళ్లాలన్నదే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే అన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు మంచిర్యాల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు, సింగరేణి సంస్థ అధికారులు, డీసీపీ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలపై నిర్వాహకులకు అవగాహన

**నేరడిగొండ, ఆగష్టు 30 (ప్రజాజ్యోతి) :** జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తానిషా గార్డెన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసే గణపతి మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, హిందూ సంఘాల నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని డీఎస్పీ కోరారు. గణపతి ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, డీజేలు--అధిక శబ్ద నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, అగ్నిప్రమాదాల నివారణ తదితర అంశాలపై నిర్వాహకులకు పోలీస్ శాఖ అవగాహన కల్పించనుంది.

భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక బాధ్యతతో ఉత్సవాలను నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని డీఎస్పీ జీవన్‌రెడ్డి కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు సెప్టెంబర్ 1న జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నిరుపేద ఆడపడుచు వివాహానికి అండగా పీసీఆర్ ఫౌండేషన్



**జన్నారం, ఆగస్ట్ 31 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన సరోజ రామన్న దంపతుల కుమార్తె మానస వివాహం నిశ్చయం కాగా వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారిని తెలుసుకున్న పీసీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున రూపాయలు 5000 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందించడం కోసం పీసీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని అన్నారు. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు, ఇతర అవసరాల్లో కూడా సాధ్యమైనంత మేరకు తమ వంతుగా సహాయం చేసి అండగా నిలుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్ సభ్యుల నోముల రాజ్ కుమార్, కొత్త శ్రీనివాస్, కానగంటి దేవయ్య, చింతల సతీష్, ఇప్ప మహేష్, కుడుకల రాజేందర్, మాజీ వైస్ ఎంపిపి సుతారి వినయ్, కోడూరి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ ఆలయాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు

అలంపూర్ ఆగస్టు 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): కేంద్ర బొగ్గు,గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి సోమవారం అలంపూర్‌లోని ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం రాత్రి హరిత హోటల్‌లో బస చేసిన ఆయన సోమవారం ఉదయం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి తొలుత బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.ఆలయ అధికారులు,అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి,





మేళతాళాలతో కేంద్ర మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా వినాయకుడిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం బాలబ్రహ్మేశ్వర స్వామివారికి అభిషేకం,ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సమీపంలోని జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మొక్కను నాటారు.ఆలయ అధికారులు,అర్చకులు స్వామి,అమ్మవారి చిత్రపటాలు,ప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.అనంతరం అలంపూర్ క్షేత్ర విశిష్టతను మంత్రి, ఇతర అతిథులకు వివరించారు.ఆలయాల సందర్శన అనంతరం హరిత హోటల్‌కు చేరుకున్న కేంద్ర మంత్రిని జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు,రైతులు,ప్రజలు కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం జోగులాంబ రైల్వే స్టేషన్‌కు బయలుదేరే ముందు మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ గౌతమి,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు,దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ శ్రీనివాసరాజు,ఈవో పురంధర్,అదనపు కలెక్టర్ మధుమోహన్,అదనపు ఎస్పీ శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చురుగ్గా పనిచేయాలి

– ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

మహబూబ్‌నగర్, ఆగస్టు 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి 87



వినతులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, ఎక్సైజ్, పౌరసరఫరాలు, భూ సర్వే–రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్లు–రవాణా, పోలీస్, విద్యుత్, విద్య, వైద్య–ఆరోగ్యం, మైనింగ్, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజావాణికి వచ్చాయి.

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష :

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతంగా అమలు చేసేందుకు శాఖల మధ్య సమన్వయం అవసరమన్నారు. వనమహోత్సవంలో భాగంగా చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమాన్ని లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని, నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేసి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు నాటిన మొక్కల పురోగతి వివరాలను సోమవారం సాయంత్రంలోగా సమర్పించాలని సూచించారు. చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామీణాభివృద్ధి, వనమహోత్సవం, భూభారతి తదితర ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి :

మండలాల వారీగా గ్రౌండింగ్ కాని ఇందిరమ్మ ఇళ్లను గుర్తించి, నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని మధుసూదన్ నాయక్ ఆదేశించారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రయోజనాలు అందేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులను వేగవంతం చేయాలని, గ్రామాల్లో అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని అవసరమైన పనులను గుర్తించి ప్రారంభించాలని తెలిపారు.

### పెండింగ్ అంశాలపై వారానికోసారి సమీక్ష :

ప్రతి జిల్లా అధికారికి కేటాయించిన మండలాలను స్పెషల్ ఆఫీసర్లుగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ స్థానిక సమస్యలను గుర్తించాలని, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు, ఏపీఓలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ప్రజావాణి, ఆర్టీఐ దరఖాస్తులు, కోర్టు కేసులు, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సంబంధించిన అంశాలతో పాటు ఇతర పెండింగ్ వ్యవహారాలను క్రమం తప్పకుండా సమీక్షించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం, ఇప్పటివరకు సాధించిన పురోగతి, మిగిలిన లక్ష్యం, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై మండల, డివిజన్ స్థాయి అధికారులతో వారానికోసారి సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో ఏ. నిర్మల, జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్డీఓ నర్సింహులుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి:కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

★ ఆలంపూర్ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యత

★ శక్తిపీఠం విశిష్టతకు అనుగుణంగా జోగులాంబ రైల్వే స్టేషన్ అభివృద్ధి





ఆలంపూర్ ఆగస్టు 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఆలంపూర్‌లోని జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం అభివృద్ధితో పాటు,రైల్వే స్టేషన్ మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని కేంద్ర బొగ్గు,గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.అమృత్ భారత్ పథకంలో భాగంగా రూ.6.07 కోట్లతో అభివృద్ధి చేస్తున్న జోగులాంబ రైల్వే స్టేషన్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన దర్శనీయ స్థలాల సమాచార బోర్డులను పరిశీలించారు.'ఒక స్టేషన్–ఒక ఉత్పత్తి'స్టాల్ వద్ద నిర్వాహకులతో మాట్లాడారు.అనంతరం టికెట్ కౌంటర్ వద్ద ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ,జోగులాంబ ఆలయ అభివృద్ధికి కేంద్ర పర్యాటక శాఖ ద్వారా ఇప్పటికే రూ.37 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఆలయ అంతర్గత అభివృద్ధి, సంరక్షణకు కేంద్ర సాంస్కృతిక శాఖ,ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవసరమైన నిధులతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.కేంద్రం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ ఆలంపూర్‌లో బస్‌స్టాండ్, బ్రిడ్జి,రోడ్లు తదితర కొన్ని మౌలిక వసతుల పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని ఆయా పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఆలంపూర్ అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులను సమగ్రంగా సమీక్షించి,పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఆలంపూర్‌ను మరింత అభివృద్ధి చేసి భక్తులు,పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జోగులాంబ అమ్మవారి శక్తిపీఠానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు వస్తుంటారని తెలిపారు.భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని రహదారులు,పార్కింగ్,తాగునీరు,పారిశుధ్యం,రవాణా తదితర మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని సూచించారు.తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కిషన్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్లను ఏకకాలంలో ఆధునీకరిస్తున్నామని,ఈ పనులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.ఆలంపూర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు దాదాపు 95 శాతం పూర్తయ్యాయని తెలిపారు.మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.జోగులాంబ అమ్మవారి ఆధ్యాత్మికత,ఆలంపూర్ శక్తిపీఠం విశిష్టత ప్రతిబింబించేలా రైల్వే స్టేషన్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.రైల్వే స్టేషన్ ఆధునీకరణ పూర్తయితే జోగులాంబ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు ఆలంపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు హైదరాబాద్,కర్నూలు తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు.తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్‌ను మరింత విస్తరిస్తూ సింగిల్ లైన్లను డబుల్ లైన్లుగా,డబుల్ లైన్లను ట్రిపుల్ లైన్లుగా, అవసరమైన ప్రాంతాల్లో నాలుగు లైన్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ,ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ డీఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావు,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి కట్టుబానిసగా తెలంగాణ కాంగ్రెస్ సర్కార్!

– వెలిగొండ ప్రారంభం తెలంగాణకు దుర్దినం

– చంద్రబాబు జలచౌర్యంపై రేవంత్‌రెడ్డి మౌనం: నిరంజన్‌రెడ్డి ధ్వజం

వనపర్తి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):
కృష్ణా నది వరద జలాల కోసమే నిర్మించిన వెలిగొండ ప్రాజెక్టుకు నికర జలాలను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నా తెలంగాణ ప్రభుత్వం నోరు మెదపకపోవడం రాష్ట్రానికి దుర్దినమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ హక్కులను కాపాడాల్సిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏపీ ప్రయోజనాలకు కట్టుబానిసలా వ్యవహరిస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వనపర్తి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో కలిసి కృష్ణా జలాల వివాదం, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆయన విస్తృతంగా వివరించారు. వైట్‌బోర్డుపై ప్రాజెక్టులు, జలవాటాలు, తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ హక్కులను వివరించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. వెలిగొండ ప్రాజెక్టుకు కేవలం వరద జలాలను మాత్రమే వినియోగించాలనే నిబంధన ఉందని, కానీ నికర జలాలపై కూడా ఏపీ ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కృష్ణా జలాలను ఏపీ తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తోందని మండిపడ్డారు.





### పాలమూరు ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే ఆపేశారు

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు 90 శాతం పూర్తి చేసిందని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర సొంత నిధులతో పంపింగ్ స్టేషన్లు, రిజర్వాయర్లు, టన్నెల్‌లు నిర్మించామని తెలిపారు. నార్లాపూర్–ఏదుల లింక్ కెనాల్‌తో పాటు మిగిలిన పనులను పూర్తి చేసి నీటిని ఎత్తిపోసి ఉంటే పాలమూరులో భారీగా నీటి నిల్వలు ఉండేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి ప్రాజెక్టును సందర్శించినా పనులు వేగవంతం చేసేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వలేదని ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ప్రయోజనం, ఆలస్యమైతే ఆంధ్రప్రదేశ్‌కు లాభమనే ఉద్దేశంతోనే పనులను పెండింగ్‌లో పెట్టారని సంచలన ఆరోపణ చేశారు.

### ఏపీ రోజుకు 11 టీఎంసీలు.. మనం చూస్తూ ఉండాలా?

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా రోజుకు పరిమిత స్థాయిలోనే నీటిని ఎత్తిపోసే అవకాశం ఉండగా, ఏపీ మాత్రం భారీ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకుంటోందని అన్నారు. జూరాల వద్ద వరద జలాలు కిందికి పోతున్నా తెలంగాణ ఎత్తిపోతల పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం లేదని విమర్శించారు. కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో తెలంగాణకు ఉన్న వాటా, భౌగోళిక పరిస్థితులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ నీళ్ల హక్కులను కాపాడటంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని, నీటిపారుదల శాఖకు కూడా సరైన అవగాహన లేదని మండిపడ్డారు.

### తెలంగాణకు కాంగ్రెస్ ప్రధాన శత్రువు

తెలంగాణ సాగునీటి ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ మొదటి నుంచీ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టులను నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో సాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమంలో నీళ్ల కోసం పోరాడిన వారిపై ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. పాలమూరు పచ్చబడాలనే లక్ష్యంతో ప్రాజెక్టులను సాధించామని, భవిష్యత్ తరాల కోసమే తమ పోరాటమని పేర్కొన్నారు.

### అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తే సహించం

నియోజకవర్గంలో మిడిమిడి జ్ఞానంతో ప్రాజెక్టర్లు పెట్టి తలాతోకలేని ఆరోపణలు చేస్తే సహించబోమని నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ కోసం పోరాడిన తమపై వ్యక్తిగత విమర్శలు చేస్తే రాజకీయంగా గట్టి సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. "తెలంగాణ నీళ్ల హక్కుల కోసం 14 ఏళ్లు పోరాడామని ఇప్పుడు అదే తెలంగాణ నీళ్లను ఇతర రాష్ట్రాలకు వదిలేస్తుంటే చూస్తూ ఊరుకోం. అవగాహన లేకుండా నిరాధార ఆరోపణలు చేస్తే తాట తీస్తాం" అని ఆయన హెచ్చరించారు.

సమావేశంలో గట్టు యాదవ్, వామనగౌడ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్‌గౌడ్, నందిమల్ల అశోక్, జగదీశ్వర్‌రెడ్డి, రఘుపతి రెడ్డి, కృష్ణానాయక్, కర్రీస్వామి, ఎం.వేణుగోపాల్, రాళ్ల కృష్ణయ్య, సామ్యానాయక్, దిలీప్‌రెడ్డి, రాజశేఖర్, శివరాంరెడ్డి, శ్రీకర్‌గౌడ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, తిరుమల్, నాగన్నయాదవ్, సునీల్ వాల్మీకి, గులాంఖాదర్‌ఖాన్, బొబ్బిలి ప్రేమ్‌కుమార్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు, మంద రాము తదితరులు పాల్గొన్నారు.

## భయం వద్దు.. పైరవీ అసలే వద్దు..!

- పైరవీ లేకుండానే న్యాయం.. ప్రజలకు ఎస్పీ భరోసా..!

- ప్రజావాణిలో 13 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ సునితారెడ్డి

వనపర్తి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):
ప్రజలు ఎలాంటి భయాందోళనలు, పైరవీలు లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సునితారెడ్డి సూచించారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 13 మంది ఫిర్యాదుదారుల నుంచి ఆమె అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను





స్వయంగా విన్న ఎస్పీ, వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకుని పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట సంబంధిత పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, సీఐలతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల వివరాలను తెలుసుకుని తక్షణ చర్యలకు సూచించారు. ప్రజలు మధ్యవర్తులు లేదా మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎస్పీ తెలిపారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపడం, జిల్లాలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో మూడు భూ తగాదాలకు, మూడు భార్యాభర్తల మధ్య సమస్యలకు, ఏడు పరస్పర గొడవలకు సంబంధించినవిగా ఉన్నాయని పోలీసు అధికారులు తెలిపారు.

## రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలు.. విద్యార్థుల భవితకు సంకెళ్లు!

– రాజీవ్‌చౌక్‌లో బీజేపీ, బీజేవైఎం నిరాహార దీక్ష – బకాయిలు చెల్లించండి.. లేదంటే అసెంబ్లీ ముట్టడే

– బీజేపీ జిల్లా ఇంచార్జీ బొక్క బాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నారాయణ

వనపర్తి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):
పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,



స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. బీజేపీ జిల్లా ఇన్‌చార్జి బొక్క బాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు రూ.15 వేల కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందక లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బకాయిల కారణంగా పలువురు విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలల్లో నిలిచిపోతుండటంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడుతోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై ఆర్థిక భారం పెరుగుతోందని, విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి భారీ ఉద్యమాలు చేపడతామని, అవసరమైతే తెలంగాణ అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. దీక్షకు ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు మద్దతు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అరవింద్, సీనియర్ నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, మున్నూరు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షురాలు అనుజ్ఞారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కృష్ణగౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన మహ్మద్ చాంద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి ఆగస్టు 31 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు'గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ బోలెషబ్ తల్లి మహ్మద్ చంద్ బీ ఇటీవల మరణించగా, సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి ఇంటి వద్ద ఆమె చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, కర్ర రవీందర్ రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, పెందోట శివ స్థానిక నాయకులు అయిన దేశబోయిన ఉపేందర్, పెండ్లి వెంకన్న, శాస్రబోయిన యాకయ్య, పెండ్లి సంపత్, ల్యాదేళ్ల ప్రశాంత్, పట్నం సురేష్, పులి ఓంకార్, అడ్లూరి శ్రీను, పెండ్లి నరేష్, కాశి విశ్వనాథ్, చిలుముల స్వామి, పెండ్లి రమేష్, పూస రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఐ వి/ ఎయిడ్స్‌పై అవగాహన పెంపదిద్దాం



### – హెచ్ఐవి రహిత సమాజాన్ని సాధిద్దాం

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31 :**
గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వై ఆర్ జి కేర్ సంస్థ వారు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది లింక్ వర్కర్ ఎం.వీణ మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు విధాల మాత్రమే సోకుతుంది మన పరిధిలోని ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే టోల్ ఫ్రీ నెంబర్1097 కి కాల్ చేసి వివరాలు తెలుపగలరని వారు తెలిపారు.

## పుట్టినరోజు సందర్బంగా నిరుపేద పెండ్యాల



## లక్ష్మీనరసమ్మ కుటుంబానికి సహాయం

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31 :** గణపురం మండల కేంద్రం లో ఒక నిరుపేద కుటుంబం పెండ్యాల లక్ష్మి నరసమ్మ కోడలు పెండ్యాల సరిత మనవడు మహిధర్ మనవరాలు పల్లవి రోజువారీ కూలి పనులు చేసుకుంటూ, వచ్చిన కొద్దిపాటి ఆదాయంతో తల్లి, భార్య, పిల్లలను పోషిస్తూ ఆ కుటుంబ పెద్ద ఎంతో కష్టపడి జీవనం సాగించేవారు. కానీ విధి ఒక్కసారిగా ఆ కుటుంబాన్ని కుదిపేసింది. కుటుంబ పెద్ద ప్రాణాలు కోల్పోయారు.
అప్పటి నుంచి ఆ కుటుంబం పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. ఇంటికి ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది.భర్తను కోల్పోయిన తర్వాత భార్య మానసికంగా కోలుకోలేని పరిస్థితిలో ఉంది. పిల్లల చదువు, వారి ఆరోగ్యం, ఇంటి ఖర్చులు ఇలా ప్రతి బాధ్యత కుటుంబాన్ని వృద్ధ తల్లి భుజాలపై పడింది.
వయసు మీద పడినా, తన కొడుకు పిల్లల భవిష్యత్తు కోసం ఆమె వెనక్కి తగ్గడం లేదు. తన శక్తికి మించి బాధ్యతలను మోస్తూ కుటుంబాన్ని ముందుకు నడిపించడానికి ప్రయత్నిస్తోంది ఇలాంటి నిస్సహాయ పరిస్థితి లో ఉన్నా ఆ పేద కుటుంబానికి మద్దతుగా మన హెల్ప్ టు నీడే గ్రూప్ ద్వారా రేషన్ కిట్ 25 కిలోల ల బియ్యం బ్యాగ్ ను అందించడం జరిగింది. ఈ సహాయంతో వారి ఆకలిని తీర్చడమే కాకుండా వారికి కొంత ఊరటను కలిగించాలని ఆశిస్తున్నాము అవసరంలో ఉన్నవారికి అండగా నిలుద్దాం మనకు చేతనైనంత సహాయం చేద్దాం ఒక కుటుంబంలో వెలుగు నింపుదాం.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుముల ఎల్ల స్వామి ఆరు ముళ్ళ ప్రభాకర్ జన్ను కుమార్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు ఆర్థిక సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక నాయకులు.

# సెప్టెంబర్ 2న పరకాలకు బీజేపీ రాష్ట్ర చీఫ్





**పరకాల, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** సెప్టెంబర్ 2న నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించేందుకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పరకాలకు రానున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సోమవారం పరకాలలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, సెప్టెంబర్ 2న నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ కార్యక్రమ ఏర్పాట్లు, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 2న పరకాలలోని అమరధామంలో అమరవీరులకు ఎన్. రామచంద్రరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించనున్నట్లు నాయకులు తెలిపారు. దేశం, ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేసిన అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి త్యాగస్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజ్ పురోహిత్ జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పరకాల మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయకుమార్, జిల్లా కోశాధికారి రామన్న, పాక్స్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాచం గురుప్రసాద్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు పైండ్ల రంజిత్, పట్టణ కార్యదర్శి దంచనాదుల కిరణ్, నాయకులు దంచనాదుల సత్యనారాయణ, కానుగుల గోపీనాథ్, మెంతుల సురేష్, పిట్ట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలకు ఆధారాల్లేవు..

- వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** బీజేపీ, బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ డీసీసీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో చేయలేని అనేక అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో చేపట్టి చూపించిందని నాయిని పేర్కొన్నారు. వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి సుమారు రూ.5,300 కోట్లు, శాశ్వత తాగునీటి వసతుల కోసం రూ.550 కోట్లకు పైగా నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నగర నీటి సరఫరా వ్యవస్థను ఆధునీకరిస్తున్నామని, పాత పైప్‌లైన్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామని చెప్పారు.
వరంగల్ ఎయిర్‌పోర్ట్ విషయంలో గత పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన అనుమతులు, భూసేకరణకు చర్యలు తీసుకుంటోందన్నారు. రింగ్‌రోడ్డు నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, ప్రభుత్వ ఐటీఐ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నాయిని అన్నారు. విభజన చట్టంలోని హామీ అమలుకు భూసేకరణతో పాటు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. వరంగల్, కాజీపేట అభివృద్ధిపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.
కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కొందరు నేతలు రాజకీయ విమర్శలు చేస్తున్నారని, ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వచ్చే సీజనల్ రాజకీయ నాయకులను నమ్మవద్దని నాయిని సూచించారు. "మీ కళ్ల ముందే జరుగుతున్న అభివృద్ధిని చూసి నిర్ణయం తీసుకోండి.. ఆధారాలు లేని ఆరోపణలను నమ్మొద్దు" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు జక్కుల రవిందర్, పోతుల శ్రీమాన్, గుంటి శ్రీనివాస్, మామిళ్ల రాజు, నెక్కొండ కిషన్,జిల్లా నాయకులు బంకా సరళ, బంకా సాంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, అంకుస్, తోట రాజ్ కుమార్, మార్కు విజయ్, కూర వెంకట్, పెరుమాండ్ల రామకృష్ణ, పులి రాజు, ఆరూరి సాంబయ్యా, కట్ల శ్రీనివాస్,వీరగంటి రవీందర్, గుంటి స్వప్న, రహిమున్నీసా, తడుక సుమన్, సుమన్, అనిల్, అశోక్ రెడ్డి, ఆజాం, క్రాంతిబరత్, కొండ నాగరాజు, రహమతుల్లా, దొంగల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

### హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 ప్రజాజ్యోతి :** జిల్లాలోని గ్రామాల్లో చేపట్టిన భూముల రీ సర్వే వివరాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.
సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని భూములు, కొలతల శాఖ కార్యాలయంలో జిల్లాలోని 70 గ్రామాల్లో చేపట్టిన రీ సర్వే వివరాలను సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైతుల వారీగా పాలిగాన్ మ్యాప్‌ల నమోదు, ల్యాండ్ పార్సల్ మ్యాప్స్ తయారీ ప్రక్రియను ఆమె పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూముల రీ సర్వేను ఐదు దశల్లో చేపట్టినట్లు భూములు, కొలతల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, డీఐ సారంగపాణి కలెక్టర్‌కు వివరించారు. తొలుత గ్రామ సరిహద్దుల నిర్ధారణ, గ్రామకంఠం సరిహద్దుల సర్వే, ప్రభుత్వ కాలువలు, రోడ్లు, శిఖం భూముల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆస్తులు, పాఠశాలలు, ఆసుపత్రులు, అసైన్ మెంట్ భూములు, పట్టాదారు భూముల రీ సర్వే చేపట్టినట్లు వివరించారు.
క్షేత్రస్థాయిలో సేకరించిన రీ సర్వే డేటాను సాఫ్ట్‌వేర్‌లో సక్రమంగా నమోదు చేస్తున్నారా, ప్రతి భూమికి సంబంధించిన ల్యాండ్ పార్సల్ మ్యాప్స్ సిద్ధం చేస్తున్నారా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వేకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రికార్డులను పకడ్బందీగా రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో సర్వేయర్లు స్టాలిన్, విజయ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- ఆలయ నిర్మాణానికి భూమిపూజ





**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31 :** పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హాజరై భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు లంక రాజేశ్వరరావు శర్మ, కిషన్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మెపా వ్యవస్థాపకుడు పులి దేవేందర్ ముదిరాజ్ స్థానిక సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి భాస్కర్ రావు, మాజీ జడ్పీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మలహర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య ముదిరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, ఉపాధ్యక్షులు చాద కృష్ణస్వామి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్, బీజేపీ మోర్చా నాయకులు దుంపటి భద్రయ్య, బోయిని సాంబయ్యలు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

- ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- బుద్ధారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31 :** ప్రజా ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని బుద్ధారం గ్రామంలో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి స్మార్ట్ రేషన్ కార్డులు అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్, ఇతర సంక్షేమ సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ పొందేందుకే కాకుండా రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా అవసరమైన సమయంలో అక్కడి నుంచే రేషన్ పొందే వెసులుబాటు కల్పించామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జెండాపై కవిరాజు పుస్తక ఆవిష్కరణ

### సాహితీవేత్త కొండ్లె శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** జాతీయ సాహిత్య పరిషత్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "జెండా పై కవిరాజు" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి కరీంనగర్ మేయర్, జాతీయ సాహిత్య పరిషత్ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ సాహిత్య పరిషత్ ములుగు అధ్యక్షుడు, ప్రముఖ కవి,రచయిత కొండ్లె శ్రీనివాస్ ను జెండా పై కవిరాజు పుస్తక రచనలకుగాను ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీనివాస్ సాహిత్య ప్రస్థానం ఎంతో అభినందనీయం. వారు తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేస్తున్నారు. దేశభక్తి, సామాజిక చైతన్యం, మానవతా విలువలను ప్రతిబింబిస్తూ వారు రాసిన కవితలు,రచనలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు. సాహిత్య రంగంలో ఆయన చేస్తున్న కృషికి ఈ సన్మానం ఒక గుర్తింపని, భవిష్యత్తులో మరిన్ని అద్భుత రచనలు అందించాలని ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు.

## కొండూరులో పుల్ల మహేష్ గౌడ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



**రాయపర్తి ఆగస్టు 31 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి పుల్ల ఎల్లగౌడ తమ్ముడు పుల్ల మహేష్ గౌడ్ నూతన గృహప్రవేశం కార్యక్రమం హన్మకొండలో సోమవారం జరుగగా ఈ వేడుకలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల పార్టీ నాయకులు, కొండూరు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామరపు సంజీవ కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం

### అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పార్టీ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 31 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో రామరావు సంజీవ ఇటీవల మరణించగా, సోమవారం వారి ఇంటి వద్ద చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ తరపున5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, కర్ర రవీందర్ రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, పెందోట శివ స్థానిక నాయకులు అయిన దేశబోయిన ఉపేందర్, పెండ్లి వెంకన్న, శాస్రబోయిన యాకయ్య, పెండ్లి సంపత్, ల్యాదేళ్ల ప్రశాంత్, పట్నం సురేష్, పులి ఓంకార్, అడ్లూరి శ్రీను, పెండ్లి నరేష్, కాశి విశ్వనాథ్, చిలుముల స్వామి, పెండ్లి రమేష్, పూస రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు డప్పుల పంపిణీ



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 31 :**
గణపురం మండల కేంద్రం సమీపంలో ని కొత్తపల్లి గ్రామంలో డప్పు కళాకారులకు సోమవారం వార్డు సభ్యులు పబ్బ రవి గౌడ్, వారి తల్లిదండ్రులైన పబ్బ ప్రమీల, రాములు దంపతుల జ్ఞాపకార్థం డప్పు కళాకారులకు డప్పులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పోలుసాని లక్ష్మీనరసింహారావు, మోతే కరుణాకర్ రెడ్డి, గాజర్ల చింటూ గౌడ్ సాంబయ్య యాదవ్ పిన్నింటి మణిదీప్ రావు,వల్లెపు జైపాల్,వాజిత్,వేల్పుల చిన్న రాజయ్య,చెక్క రాజయ్య,చింతచర్ల, సామర్ల రఘుపతి, బిరెల్లి సురేందర్, గుర్రం శంకర్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణపై ప్రజావాణిలో పిర్యాదు

### భూమి ఒకరిది..నష్టపరిహారం మరొక్కరికి

చింతపల్లి ఆగస్టు 31(ప్రజాజ్యోతి)

చింతపల్లి మండలంలోని నసర్లపల్లి గ్రామంలో జరిగిన భూసేకరణలో అక్రమాలు జరిగినట్లు ఆ గ్రామ ప్రజలు ప్రజావాణిలో పిర్యాదు చేశారు. సర్వే నంబర్ 287లో ప్రభుత్వం 42 ఎకరాల 39 గుంటల భూమిని SLBC ప్రాజెక్టులో భాగంగా పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపునకు గురయ్యే గుడితండా,కారోబర్ తండా,హరియ తండా,పత్యతండాల భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించడం కోసం జనవరి నెలలో అధికారులు భూసేకరణ ప్రక్రియ చేపట్టారు.ఈ సేకరణలో పహాని రికార్డుల్లో లేనటువంటి






కొంతమంది రైతులకు నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. రికార్డులో లేని భూమి ఆన్లైన్ రికార్డుల్లోకి వచ్చిన భూమికి నష్టపరిహారం ఏవిందగా చెల్లిస్తారని అందరిలో మెదులుతున్న అనుమానం.జన్యువునుగా 34 ఎకరాల 39 గుంటలు ఉంటే నాట్ క్లియర్ తో కలిపి 42.25 గుంటలకు అవార్డు రావడంతో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దాదాపు 7 ఎకరాల 26 గుంటలు రికార్డుల్లో లేని భూమిక అవార్డు రావడం చర్చనీయాంశంగా మారింది.అంటే 2 కోట్ల 6 లక్షల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దళారులకు కట్టబెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.ఇదిలా ఉంటె నసర్లపల్లి గ్రామానికి చెందిన నల్ల కాశయ్య పేరు మీద ఎకరం భూమి ఉంటే నష్టపరిహారం 27లక్షల చెక్కు మాత్రం వేరే వ్యక్తికి రావడంతో రెవెన్యూ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.బాధితుడు నల్ల కాశయ్య కూడా ప్రజావాణిలో పిర్యాదు చేయడం విశేషం.ఈ భూసేకరణపై పూర్తి విచారణ చేపట్టి రీసర్వే చేసి అక్రమ పట్టాలను తొలగించి దళారులకు సహకయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోడిదాల శ్రీను,బర్ల యాదయ్య సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేశారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

మునగాల ఆగస్టు31 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ లో ఉన్న ఇందిరా అనాధ




వృద్ధాశ్రమంలో. ఖమ్మం పట్టణానికి చెందిన బిలీవ్ హాస్పిటల్. అధినేత్రి ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీమతి మేడెంపూడి రమాజ్యోతి పుట్టినరోజు సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన కంచుకొమ్ముల శంకర్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు. మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా. శంకర్ మాట్లాడుతూ. రమా జ్యోతి. గారు. వైద్య రంగంతో పాటు పారిశ్రామిక రంగంలో. ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని. అదేవిధంగా సామాజిక సేవారంగంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని. ఒక మహిళగా. వివిధ రంగాలలో. తనదైన శైలిలో. తన వంతు పేదలకు అండగా నిలవడం సంతోషంగా ఉందని. అలాగే వారి పుట్టినరోజు సందర్భంగా ఇలా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూం లు అందించిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదే

### మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి,ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి)



గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో,ఇళ్లు లేని నిరుపేదలకు ఆశ్రయం కల్పించాలనే సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావునేతృత్వంలో ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు,భువనగిరి పట్టణం లోని సింగన్న గూడెం కాలనీ లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించింది,అప్పటి భువనగిరి,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారం తో భువనగిరి,పట్టణంలో 444 మంది లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారు,ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం లబ్దిదారులకు ఇండ్లను అందజేసి గృహ ప్రవేశం చేయించడం జరిగింది గత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారం తో డబల్ బెడ్ రూం లు వచ్చిన సందర్భంగా కెసిఆర్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల,చిత్రపటాలకు పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి

వలిగొండ(ఆగస్టు 31) ప్రజాజ్యోతి న్యూస్:

విద్యుదాఘాతకంతో కాడెద్దు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.గ్రామస్తులు, స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం కంచనపల్లి గ్రామానికి చెందిన రైతు కొలిచెల్మ జగన్ కు చెందిన కోడె మేత మేసుకుంటు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి విద్యుదాఘాతకంతో మృతి చెందింది. ప్రమాద స్థలంలో విద్యుత్ శాఖ అధికారులు, పశువైద్యశాఖ అధికారులు కోడెకు రైతుల సమక్షంలో పంచనామ నిర్వహించి ఖననం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన కోడె సుమారు 1 లక్ష రూపాయల వరకు ఉంటుందని, కోడె మృతితో ఉపాది కోల్పోయిన రైతు కుంటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం అదుకోవాలని గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి, రైతులు కొమిరెల్లి బాల్రెడ్డి, జక్క రాజేందర్రెడ్డి, చిట్యాల లింగస్వామి, రావి ప్రభాకర్రెడ్డి, జక్క సుధర్మారెడ్డి, పన్నాల రామరాజు సంతోష్ రెడ్డి, రైతులు ప్రభుత్వాన్ని కోరారు.



# సొంత పార్టీలో ఉండి కిరికిరి చేస్తే సహించేది లేదు

### కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### 70 ఏళ్ల రైతుల గోస తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే: ఎమ్మెల్యే మందుల సామెల్

### తొమ్మిది మండలాల ఈ అధ్యక్షు లే కొనసాగుతారు

### కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి,(జాజిరెడ్డిగూడెం), ఆగస్టు 31,(ప్రజా జ్యోతి):

సొంత పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి విఘాతం కలిగించే విధంగా కిరికిరి చేస్తే సహించేది లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హెచ్చరించారు. సోమవారం అర్వపల్లి మండల కేంద్రంలో గుడిపల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శ్రమజీవుల పార్టీ అని, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. సుమారు 70 ఏళ్లుగా నూతనకల్, మద్దిరాల మండలాల రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారం చూపుతూ వారికి భూ హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. సుమారు 2000 మంది రైతులకు పట్టాలి పిచ్చి హక్కు దారులను చేయడంతో నా జన్మ ధన్యమైందని అన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో ఇసుక దందాలు:**



గత పదేళ్లలో బీఆర్ఎస్ నాయకులు ఇసుక దందాలు, భూ దందాలు చేశారని ఎమ్మెల్యే సామెల్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం,



అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తోందన్నారు.

**రూ.18.50 కోట్లతో అభివృద్ధి పనులు:**

తుంగతుర్తి నియోజకవర్గంలో గత రెండున్నర సంవత్సరాల కాలంలో రూ.18.50 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బాధ్యత నాదే:**

ఈ ప్రాంతంలో త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే బాధ్యత తనదేనని



సామేల్ హామీ ఇచ్చారు. అర్వపల్లి లో ఉన్న దేవాదాయ భూముల సమస్యపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

**పెండింగ్ రోడ్లను పూర్తి చేస్తాం:**

నియోజకవర్గంలో ఎక్కడెక్కడ రోడ్లు పెండింగ్ లో ఉన్నాయో గుర్తించి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో మాట్లాడి వాటిని పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

**త్వరలో 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి:**

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో లో నిర్మాణం పూర్తి కావస్తున్న 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే సామెల్ వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**తొమ్మిది మండలాల అధ్యక్షు లే కొనసాగుతారు:**

నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వచ్చే ఎన్నికల వరకు కొనసాగుతారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మండల అధ్యక్షులు నియోజకవర్గంలోని సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వాటి ప్రయోజనాలను వివరించాలన్నారు.

**పిచ్చి పిచ్చి లెక్కలు నా దగ్గర పని చేయవు:**

పార్టీలో క్రమశిక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే సామెల్ అన్నారు. "పిచ్చి పిచ్చి లెక్కలు నా దగ్గర పని చేయవన్నారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది" అని స్పష్టం చేశారు.

**ప్రజల రుణం అభివృద్ధితో తీర్చుకుంటా:**

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ తో తనను గెలిపించిన తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల రుణాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధిలో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి):

భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన,444 డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో సిద్ధం చేసిన 120 ఇళ్లను భువనగిరి



నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్దిదారులకు అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించి,లబ్ధిదారులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాల్లోకి ఎమ్మెల్యే గృహప్రవేశం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో,పేద ప్రజలను సంవత్సరాల తరబడి ఎదురుచూపులకు పరిమితం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు.ఇళ్ల నిర్మాణం చేపట్టినా వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయకుండా కేవలం ప్రచారానికే పరిమితం చేసిందని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 3,500 ఇళ్లను మంజూరు చేశాం.1600 ఇళ్లని పూర్తి చేసాం.. కొత్తగా మరో 2,000 ఇళ్లను కేటాయిస్తున్నాం.ప్రజల సమస్యలు మాకు తెలుసు.. అర్హులైన



ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటాం. సాగునీరు,తాగునీటి కాలువల పనులను పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తాం. రూ.1,500 కోట్లతో భువనగిరి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.పార్టీ ఏదైనా పర్వాలేదు.. ప్రజలందరూ మాకు సమానమే.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం. గత ప్రభుత్వ హయాంలో కాగితాలకే పరిమితమైన అభివృద్ధికి భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కళ్లముందే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు."ఆఖరి మెట్టు ఎక్కితేనే విజయం. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడమే మా లక్ష్యం. పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదు" అని ఎమ్మెల్యే కుంభంస్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ 31(ప్రజాజ్యోతి):

భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లబ్ధి దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భువనగిరి



నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో,గ్రామ పెద్దలు భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ యంగ్ డైనమిక్ లీడర్ ఎడ్ల వెంకట్ రెడ్డి,నిరంతరం పర్యవేక్షణలో మంజూరైన,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భువనగిరి ఎమ్మెల్యే,కుంభం అనీల్ కుమార్ రెడ్డి,చేతుల మీదుగా భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదా రులకు అందజే శారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ ఎఫ్ ) ద్వారా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న



పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ సహాయనిధి అనేది వరంలాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా యూత్ ఐకాన్,ఎండీ అబ్దుల్ సమి కౌన్సిలర్ తహేర బబ్లు గ్రామస్తులు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారు,దొంకేన సత్యనారాయణ49000పిన్నం వెంకటేష్ 60000 నకిరేకంటి సుధాకర్ - 34500, పిన్నం అఖిల జమ్మయ్య 18500అన్నెపు గాయత్రి, 60000,ఎరుకలి లక్ష్మి 60000 చెక్కులను అందజేశారు..

## రాఖీ పండుగ పేరుతో ఆర్టీసీ దోపిడీని అరికట్టాలి :బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ, ఆగస్టు 31, ( ప్రజా జ్యోతి ) :

రాఖీ పండుగను ఆసరాగా చేసుకుని తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులపై అదనపు భారం మోపుతూ దోపిడీకి పాల్పడుతోందని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ తీవ్రంగా ఆరోపించారు. పండుగ ముగిసి రెండు రోజులు గడుస్తున్నా 'స్పెషల్ బస్'ల పేరుతో అధిక ఛార్జీలు




వసూలు చేయడం దారుణమన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నుంచి దేవరకొండకు సాధారణ బస్సు ఛార్జీ రూ.150 ఉండగా, రాఖీ పండుగ సందర్భంగా 'స్పెషల్ బస్' పేరుతో దానిని రూ.220కు పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగల సమయంలో ప్రజల అవసరాలను, ఇబ్బందులను ఆసరాగా చేసుకుని ఆర్టీసీ ఈ రకమైన దోపిడీకి తెరలేపడం సరికాదన్నారు.ఒకవైపు పేద ప్రజలకు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూనే, మరోవైపు ఇలా స్పెషల్ బస్సుల పేరుతో సామాన్యులపై అదనపు ఆర్థిక భారం మోపుతూ ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తోందని విమర్శించారు.వెంటనే స్పందించి ఈ అధిక ఛార్జీల వసూళ్లను నిలిపివేయాలని, ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తూ సాధారణ ఛార్జీలనే వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని మరియు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రయాణికుల పక్షాన బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## బహుజన వీరుడు, "పండగ సాయన్న" విగ్రహ ప్రతిష్టాపనకు అనువైన స్థలం కేటాయించాలి

నల్గొండ ఆగస్టు 31, (ప్రజా జ్యోతి ): నిరుపేదల రక్షణ కోసం, అన్యాయాలపై పోరాడి బహు జనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు తెలంగాణ రాబిన్ హుడ్ అయినటువంటి పండగ సాయన్న ముదిరాజ్, జయంతి మరియు వర్ధంతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా



నిర్వహించడానికి జీవో ఎంఎస్ నెంబర్ 84/ పి ఎస్ సి ఎం 2026 ప్రకటించడాన్ని యావత్ తెలంగాణ ముదిరాజ్ సమాజం హర్షిస్తుంది అందులో భాగంగా నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ నుండి హైదరాబాద్ బైపాస్ మరియు నల్గొండ బస్టాండ్ నుండి క్లాక్ టవర్ వరకు ఈ యొక్క మహనీయుని విగ్రహాన్ని స్థాపించడానికి స్థలం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా పక్షాన కలెక్టర్ ను కోరడం జరిగింది. అందుకు వారు స్పందిస్తూ అనువైన స్థలం సూచించేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ యువజన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరబోయిన రాజు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ ముదిరాజ్, చెన మోని రాములు ముదిరాజ్, దుడ్డు కృష్ణమూర్తి ముదిరాజ్, లోకనబోయిన రమణ ముదిరాజ్, కొరివి శంకర్ ముదిరాజ్, దోటి శ్రీను ముదిరాజ్ , బైరగోని శంకర్ ముదిరాజ్, పిట్టల నాగన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో 3 వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు

### ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు

హుజూర్ నగర్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)

హుజూర్ నగర్ ప్రభుత్వ ఐటీఐ ఏటీసీలో వివిధ ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి 3వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆగస్టు 29, 2026 నుంచి సెప్టెంబర్ 5, 2026 వరకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ముందుగా www.iti.telangana.gov.in వెబ్సైట్లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని అభ్యర్థులు నేరుగా సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

ఖాళీ సీట్ల లభ్యత, మెరిట్ ఆధారంగా అదే రోజు



అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ ఎస్ సి మెమో, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫొటోలు 3, రెండు సెట్ల జిరాక్స్ కాపీలను అభ్యర్థులు తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు ప్రభుత్వ ఐటీఐ హుజూర్నగర్కు హాజరై అడ్మిషన్లు పొందాలని కోరారు.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
82475 06920, 84990 84414, 8247443682, 91602 84139.

# గిరిజన పాఠశాలపై ఇంత నిర్లక్ష్యమా?

● దోమలు.. ఈగలు.. దుర్గంధంతో విద్యార్థుల అవస్థలు

● పాఠశాల గేటు వద్ద మోకాలి లోతు మురుగునీరు.. పట్టించుకోని గ్రామపంచాయతీ



**బాన్సువాడ, ప్రజాజ్యోతి ఆగస్టు 31:** విద్యాలయం అంటే సరస్వతి ఆలయంగా భావిస్తాం. కానీ బాన్సువాడ నియోజకవర్గంలోని కొత్తబాది గిరిజన ప్రాథమిక పాఠశాల పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. పాఠశాల ప్రధాన గేటు వద్ద మోకాలి లోతు వరకు బురద, మురుగునీరు నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీటితో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి దుర్గంధం వెదజల్లుతోంది. పాఠశాలలోకి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా విద్యార్థులు మురుగునీటిని దాటాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన కారణంగా మధ్యాహ్న భోజనం చేసేందుకు కూడా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. పాఠశాల వద్ద నెలకొన్న సమస్యను పరిష్కరించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం మురుగునీటిని తొలగించి, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాల వద్ద మురుగునీటి సమస్యకు తాత్కాలికంగా మట్టి లేదా మొరం పోసినా విద్యార్థులకు కొంతమేర ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సమస్య చిన్నదే అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో రోజురోజుకూ పరిస్థితి అధ్వానంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల ప్రధాన గేటు వద్ద నిలిచిన మురుగునీటిని తొలగించి, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

# అన్నబహు సాటే స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలి

● జయంతి ఉత్సవాల్లో మీరేవార్ సాయిలు

**డొంగ్లీ ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)** అన్న బహు సాటే స్ఫూర్తితో నేటి యువత ఆయన అడుగుజాడల్లో ముందుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మీరేవార్ సాయిలు యువతను కోరారు. మద్నూర్ మండలంలోని లచ్చన్ గ్రామంలో అన్నా బహు సాటే 106వ జయంతి ఉత్సవాలు సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో జెండాను ఆవిష్కరించి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్న బహు సాటే జాతి కోసం ఎంతో కృషి చేశారని, ఆయన చూపించిన మార్గంలో నేటి యువత ముందుకు వెళ్లాలని కోరారు, ఈ జయంతి కార్యక్రమంలో ఆకాష్ యాదవ్ బస్వంత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



రావుట్ల గ్రామంలో

# ఎస్ఆర్ఐ నోటీసుల పంపిణీ



**సిరికొండ, ప్రజా జ్యోతి 31** సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ లో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ రాజ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఓటర్ జాబితాలో తమ వివరాలు పరిశీలించి ఏమైనా సవరణలు ఉంటే చేసుకోవాలని సర్పంచ్ రాజ్ కుమార్ సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ వార్డ్ మెంబర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది కారోబర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిరికొండ మండల ప్రజాపరిషత్

# కార్యాలయంలో ప్రజావాణి కి 16 ఫిర్యాదులు




**సిరికొండ, ప్రజా జ్యోతి, 31** సిరికొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 16 ఫిర్యాదులు వచ్చాయని ఎంపీడీవో రఫీ అహ్మద్ తెలిపారు. ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖ 11, హౌసింగ్ కు 1, పంచాయతీరాజ్ శాఖకు 2, అటవీ శాఖకు 1, వ్యవసాయ శాఖకు 1, వచ్చాయన్నారు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు పంపించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్రావు, ఎంపీఓ తారాచంద్, ఎంఈవో రాములు, మరియు వైద్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ, అటవీ శాఖ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు/

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



**నిజామాబాద్ ప్రతినిధి, ప్రజాజోతి ఆగస్టు 31 :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 159 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఆర్ఓ గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీశైలంలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ధోతి గ్రామంలో అన్నాబాహు సాటే జయంతి



**డోంగ్లీ ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం ధోతి గ్రామంలో సాహిత్య రత్న, లోక్ షాహిర్ అన్నాబాహు సాటే జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాయక్వాడ్ రాముతో పాటు భీంరావు, సురేష్, హన్మంత్, రాజు, వీరశం, సాయిలు, మనోహర్ పాల్గొన్నారు. అలాగే డోంగ్లీ మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు బొడకే హన్మంత్, యదు, దమ్మాపాల్, తడుతరులు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

# డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన: ఏఈఓ రాకేష్ మినుకుల



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గిద్ద, రాధయపల్లె గ్రామంలో క్షేత్ర స్థాయిలో సర్వేయర్లు నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను ఏఈఓ రాకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్లకు మరియు రైతులకు పలు కీలక సూచనలు చేయడం జరిగింది.సర్వేయర్లకు సూచనలు సర్వే నంబర్ల వారీగా పంట వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత కచ్చితంగా నమోదు చేయాలి. సర్వేయర్లు నమోదు చేసే ఈ వివరాలనే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ప్రామాణికంగా తీసుకుంటారు. కాబట్టి,ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా సర్వే నిర్వహించాలి. రైతులకు సూచనలు డిజిటల్ క్రాప్ బుకింగ్ ఆన్‌లైన్‌లో నిర్వహించడానికి రెవెన్యూ గ్రామానికి ఒక సర్వేయర్‌ను ప్రత్యేకంగా నియమించడం జరిగింది. రైతులు తమ గ్రామ సర్వేయర్‌కు అందుబాటులో ఉండి, తమ సర్వే నంబర్ల వారీగా సాగు చేస్తున్న పంట వివరాలను మరియు పంట రకాన్ని సరిగ్గా నమోదు చేసుకోవాలని సూచడమైనది.ఇట్టి కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, లక్ష్మణ్, రఫీక్ సర్వేయర్స్ లింబాద్రి, సాయికుమార్ పాల్గొన్నారు.



# సదాశివపేటలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందడి..

● శాస్త్రోక్తంగా కర్ర పూజ నిర్వహించిన 'శ్రీ నవ సమాజ్ సేవా సదన్'



**సంగారెడ్డి ప్రజా జ్యోతి** స్టాఫ్ రిపోర్టర్ ఎర్ర వీరేందర్ గౌడ్: సదాశివపేటలో వినాయక చవితి వేడుకల సందడి అప్పుడే మొదలైంది. గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పట్టణంలోని శ్రీ నవ సమాజ్ సేవా సదన్ నిర్వాహకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయక చవితి పండగను పురస్కరించుకుని శ్రీ నవ సమాజ్ సేవా సదన్ ఆధ్వర్యంలో కర్ర పూజ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్ఛారణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్మాణానికి ఉపయోగించే ప్రతిని నమస్కరించి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో నిర్వాహకులు, సభ్యులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కర్ర పూజ పూర్తి కావడంతో గణపతి భారీ మండప నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా భక్తులను ఆకట్టుకునే రీతిలో వినూత్నంగా, వైభవంగా మండపాన్ని తీర్చిదిద్దనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఆధ్యాత్మిక వాతావరణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సేవా సదన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి

● సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు నిరసన

కార్యక్రమాలు జహీరాబాద్ పట్టణంలో సమీక్ష సమావేశం

● బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే మాణిక్ రావు దిశానిర్దేశం






**జహీరాబాద్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 10వ తేదీ వరకు చేపట్ట నున్న నిరసన కార్యక్రమాలపై జహీరాబాద్ పట్టణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కౌన్సిలర్ అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశమై చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ఆరు గ్యారంటీల వైఫల్యా లు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ వైఫల్యా లను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా నిరసన కార్యక్రమాలను విజయవంతంగానిర్వహించా లని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 2నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీం, సీనియర్ నాయకులు నామా రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, కౌన్సిలర్లు అబ్దుల్లా, దీపక్, గౌస్ గోరి, జాకీర్, జాహెద్, మహిపాల్, విశ్వేశ్వర్, ప్రవీణ్, శంకర్ రెడ్డి, బరూర్ దత్తాత్రి, వెంకట్, నసీర్, కళ్లెం రవీందర్, అక్బర్, మొహమ్మద్ అలీ, శివకుమార్ స్వామి, ఇంద్రారెడ్డి, వేణు, బీఆర్ఎస్వీ అధ్యక్షులు రాకేష్, ఫయాజ్ ,ప్రవీణ్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ ఆర్థిక అండ

● హుగ్గెల్లీలో పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డి తరపున వివాహ కానుక



**జహీరాబాద్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి న్యూస్)** గ్రామ ఆడబిడ్డల శుభకార్యాలకు అండగా నిలుస్తూ హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డి తన ఉ దారతను చాటుకున్నారు. హుగ్గెల్లీ గ్రామానికి చెందిన పోలీస్ ఇసాముద్దిన్ కుమార్తె వివాహం సందర్భంగా సర్పంచ్ తరపున 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఆర్థిక సాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాజు, గ్రామ సీనియర్ నాయకులు నర్సింహులు, నరేష్, మోముల పాండు రంగారెడ్డి, అశోక్, సిద్ధారెడ్డి, కె.శ్రీనివాస్, అశోక్, ముస్తఫా, రాములు, కిష్టారెడ్డి, అక్బర్ తదితరులు కుటుంబ సభ్యులకు అంద జేశారు. తమ కుమార్తె వివాహానికి ఆర్థికంగా అండగా నిలిచిన సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డికి కుటుంబ సభ్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంతో పాటు గ్రామ ప్రజల శుభకార్యాల్లో సర్పంచ్ అండగా నిలవడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో నుండి

# రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 31:** నారాయణఖేడ్ మండలంలోని పీర్లతాండా వద్ద ప్రభుత్వ అసైన్డ్ భూమిలో నుండి అక్రమంగా రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు అనుముల తుకారాం అన్నారు. సోమవారం ఆయన నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సబ్ కలెక్టర్ ఉమాహారతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీర్లతాండా వద్ద కొందరు వ్యక్తులు ప్రభుత్వ అసైన్డ్ భూమిలోనుండి అక్రమంగా ఫార్మ్ ల్యాండ్ కోసం 120/50 సర్వే నంబర్ నుండి 40 ఫీట్ల వెడల్పుతో విశాలమైన రోడ్డు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ యజమాని భూమికోసం మాత్రమే అసైన్డ్ భూమిలోనుండి అక్రమంగా రోడ్డు వేస్తున్నారని, రోడ్డు ఏర్పాటు వల్ల తాండా వాసులకు ఎలాంటి లాభం లేదు కాబట్టి అక్రమంగా ప్రభుత్వ భూమిలోనుండి రోడ్డు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# తల్లి త్యాగం.. కొడుకు ప్రాణం నిలవలేదు!

● కిడ్నీ సమస్యతో చికిత్స పొందుతూ యువకుడు మృతి ● కన్నీటిపర్యంతమైన కుటుంబ సభ్యులు



**కల్హేర్, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** కల్హేర్ మండలంలోని రాపర్తి గ్రామానికి చెందిన ఈర్ల సాయిలు కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. కొంతకాలం క్రితం సాయిలుకు తీవ్ర కిడ్నీ సమస్య తలెత్తడంతో ఆయన తల్లి కిడ్నీ దానం చేశారు. అనంతరం కొంతకాలం ఆయన ఆరోగ్యంగా ఉన్నారు. అయితే ఇటీవల పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. సాయిలు మృతితో రాపర్తి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఆయన మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..

అర్హులైన ప్రతి ఓటరు పేరు

# జాబితాలో ఉండేలా కృషి చేయాలి

● ఎస్ఐఆర్ రెండో దశపై

బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణలో

● ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 31:** అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా చేపట్టనున్న ఎస్ఐఆర్ రెండో దశపై నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గాంధీభవన్ నుంచి వచ్చిన ప్రధాన శిక్షకుడు, ఎస్ఐఆర్ సమన్వయకర్త మాణిక్యం మల్లేష్ యాదవ్ బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ ఇచ్చారు. తమ పరిధిలోని ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించడం, అర్హులైన ప్రతి ఓటరును గుర్తించడం, అర్హులైన వారి పేర్లు జాబితాలో ఉండేలా చూడటం, అవసరమైన సవరణలు చేయించడం, ఓటర్ల వివరాలను పరిశీలించడం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని బూత్ స్థాయి ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బూత్ పరిధిలోని ఓటరు జాబితాను బాధ్యతగా పరిశీలిస్తూ, అర్హులైన ఓటర్ల హక్కులు కాపాడే విధంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ రెండో దశ ప్రక్రియను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించండి

▲ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సర్పంచ్ తిరుపతిరెడ్డి



**చిన్నకోడూరు,ఆగస్టు31,(ప్రజాజ్యోతి):-** తమ గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు ప్రతినెలా అందించే చేయూత పింఛన్లను చిన్నకోడూరు లో కాకుండా మెట్టుపల్లి గ్రామంలోనే అందించాలని సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతిరెడ్డి ప్రజావాణిలో పిర్యాదు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని పోస్టాఫీసులో తమ గ్రామానికి చెందిన 72 మంది లబ్ధిదారులు పింఛన్ పొందుతున్నారన్నారు. ప్రతినెల మెట్పల్లి నుండి చిన్నకోడూరు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు గోస పడుతున్నారన్నారు. తమ ప్రజల బాధను గుర్తెరిగి మెట్పల్లిలో నే పింఛన్లను అందించాలని సర్పంచ్ తిరుపతిరెడ్డి కోరారు. అదేవిధంగా గ్రామానికి సింగిల్ ఫేస్ విద్యుత్ లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాచాపూర్ సబ్ స్టేషన్ నుండి మెట్టుపల్లి గ్రామానికి సింగల్ ఫేస్ లైన్ వేయాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

# వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటాం

▲ తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు



**తొగుట, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):** తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన వడ్ల వెంకటయ్య కుటుంబాన్ని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వెంకటయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వెంకటయ్య కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న పంది రాజు, బాధిత కుటుంబానికి మూడు వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటయ్య కుటుంబానికి గతంలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా, ఇటీవలే ఇల్లు పూర్తయిందని, ఇందిరమ్మ ఇళ్ళు పూర్తయిందని ఎంతో సంతోషంగా ఉన్న వెంకటయ్య ఆ ఇంట్లో ఒక్క రోజు కూడా నివసించలేక అకాల మరణం చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలో ఉన్న వెంకటయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పంది రాజు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్, నాయకులు వడ్డే కిష్టయ్య, వోలపు సత్యనారాయణ, మిద్దె స్వామి, జంగపల్లి ఆంజనేయులు, కల్లేపు భాను చందర్, పోతరాజు రవీందర్, వడ్డే నర్సింలు, సింగోజీ మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటాం

▲ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

▲ అన్వర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**తొగుట, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):** పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. తొగుట మండలం ఎల్లారెడ్డిపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక కార్యకర్త మహ్మద్ అన్వర్ హుస్సేన్ ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం ఎల్లారెడ్డిపేటలోని అన్వర్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్వర్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలం అని పేర్కొన్న ఎమ్మెల్యే, అన్వర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు నందారం వెంకటేష్ గౌడ్, నాయకులు బోధనం కనకయ్య, బండారు స్వామి గౌడ్, కర్ణాకర్ రెడ్డి, జహంగీర్, నీరజ్, అహ్మద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం లింగాపూర్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తగరం అశోక్ నూతన గృహప్రవేశ కార్యక్రమం లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ములుగు ప్రజావాణిలో అధికారులు ఫుల్, వినతులు నిల్



**ములుగు,ఆగస్టు31 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జిల్లా స్థాయి నుండి మండల స్థాయికి తీసుకువచ్చి నిర్వహిస్తుండగా ప్రజల నుండి స్పందన కరువైందని చెప్పొచ్చు మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించడం ఇది మూడో వారం కాగా మొదటి వారంలో 8,రెండవ వారంలో 6,మూడో వారం 31వ తేదీన అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల రాక కోసం ఎదురుచూసినప్పటికీ ప్రజావాణి కార్యక్రమం ముగిసే సమయం కావస్తున్న ఒక్కరు సమస్యల వినతి పత్రం సమర్పించడానికి రాలేదని అధికారులు తెలిపారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

▲ అరెస్టుకు నిరసనగా నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసన

▲ రోస్టర్ విధానం సవరించే వరకు ఉద్యమం కొనసాగుతుంది

▲ దుబ్బాక నియోజకవర్గం మాల మహానాడు ఇంచార్జ్ కాల్వ నరేష్




**దుబ్బాక ప్రతినిధి , ఆగస్టు 31( ప్రజా జ్యోతి)** ఏబిసిడి వర్గీకరణ రద్దుచేసి, రోస్టర్ విధానం అమలు చేయాలని లక్ష్యంతో చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ కాల్వ నరేష్ అన్నారు. సోమవారం రోజున మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు చలో సెక్రటేరియట్ ముట్టడించడం జరిగిందన్నారు. సెక్రటేరియట్ ముందర శాంతియుతంగా ధర్నా చేపట్టగా పోలీసులు లాటి దెబ్బలతో మాలలను తీవ్రంగా కొట్టడం సరైంది కాదన్నారు. అంతేకాకుండా మాల నాయకులను ముషీరాబాద్ గోల్కొండ ఖైరతాబాద్ వివిధ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిదాన్ని అమలు చేసి మాలలకు మాల నిరుద్యోగులకు విద్యార్థులకు చేస్తున్న అన్యాయంపై శాంతియుతంగా నిరసన చేస్తుండగా చేస్తున్నంగా ప్రభుత్వం మాలలపై దౌర్జన్యం చేయడం సరైంది కాదన్నారు. జీవో నెంబర్ 99 ను రద్దుచేసి సవరించాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని పెద్దదించే వరకు మాలలు నిద్రపోరని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాలలు ఎంతో సేవ చేశారని కానీ లేదు మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రభుత్వాన్ని మాలలు గద్దెదించాలని పిలుపునిచ్చారు. శాంతియుత వాతావరణంలో ధర్నా చేస్తున్న మాలలపై పోలీసులు లాఠీ చేసినందుకు నేడు మాల నిరుద్యోగులు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వ లింగం, ఆస ముత్యం, ఆస బక్కయ్య , బావాజీ రమేష్, ఆస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

▲ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

▲ నూతన ప్రహరీ గోడల ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే, ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ ▲ భూంపల్లిలో మహిళా భవనం ప్రారంభం



**దుబ్బాక ప్రతినిధి , ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** అక్బర్‌పేట్-భూంపల్లి మండలంలోని రామేశ్వరం పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు నిర్మించిన నూతన ప్రహరీ గోడలను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు , తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య గార్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు తరగతి గదులు, ఫర్నిచర్, ప్రహరీ గోడలు తదితర మౌలిక వసతుల సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సర్పంచులు, గ్రామ పెద్దలు, దాతలు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపితే ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. రామేశ్వరం పల్లి గ్రామంలో పాఠశాలల అభివృద్ధిపై సర్పంచ్ కుమార్ గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రతి గ్రామంలోని సర్పంచులు, గ్రామ పెద్దలు తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉపాధ్యాయులు, నాణ్యమైన విద్య అందించే అవకాశం ఉన్నప్పటికీ అనేక గ్రామాల నుంచి



విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న పరిస్థితి ఉందన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తే విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఆటోలు, ఇతర వాహనాల్లో అధిక సంఖ్యలో ప్రయాణించడం వల్ల ప్రమాదాల ముప్పు కూడా ఉంటుందని తెలిపారు. మన ఊరి పాఠశాలలను మనమే అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనతో ప్రతి గ్రామస్తుడు ముందుకు రావాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి వారికి మంచి భవిష్యత్తును అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడం ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంతో పాటు తల్లిదండ్రులపై ప్రైవేట్ విద్య ఖర్చుల



భారం కూడా తగ్గుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం భూంపల్లి గ్రామంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన మహిళా నూతన భవనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే, ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ,ఎస్జీవోలు, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

▲ అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి ▲ రేషన్ కార్డు ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి

▲ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ డిమాండ్



**సిద్దిపేట అర్బన్,ఆగస్టు31(ప్రజాజ్యోతి):-** సిద్దిపేట అర్బన్ మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు సిపిఎం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిద్దిపేట అర్బన్ మండల కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో జాప్యం జరుగుతుందని నిజమైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నప్పటికీ వాటి పర్యవేక్షకులైన మెడికల్ ఆఫీసర్లు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలకు పక్కా భవనం లేకపోవడంతో విద్యార్థులు చదువు కొనసాగించలేకపోతున్నారని అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, గొడ్డు బర్ల భాస్కర్, సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్, రూరల్ మండల కార్యదర్శి మామిడాల కనకయ్య జిల్లా కమిటీ సభ్యురాలు జాలిగపు శిరీష, నాయకులు ఆముదాల రంజిత్ రెడ్డి, బత్తుల అభిషేక్ బాన్, దండు లక్ష్మి, తౌటి వెంకటేష్, వంగ రవీందర్ రెడ్డి, చెప్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘం ఐక్యతను కాపాడుకుందాం

▲ రెండుగా చీల్చే ప్రయత్నాలను తిప్పికొడుదాం ▲ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోలీస్ రాజులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):-** మున్నూరు కాపు కుల సంఘాన్ని రెండుగా చీల్చేందుకు కొంతమంది వ్యక్తులు కుట్రలు చేస్తున్నారని, ఇలాంటి ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టి సంఘం ఐక్యతను కాపాడుకోవాలని మున్నూరు కాపు సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పోలీస్ రాజులు పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి భూమయ్యతో కలిసి పోలీస్ రాజులు మాట్లాడుతూ పదవులు అనుభవించిన కొందరు ప్రస్తుతం పదవులు లేకపోవడంతో అసంతృప్తితో సంఘాన్ని విడదీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కులస్తుల మధ్య చిచ్చుపెట్టే వ్యక్తుల మాటలను నమ్మవద్దని, సంఘాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. సంఘంలో ఏవైనా సమస్యలు ఉంటే అందరం కలిసి చర్చించుకుని పరిష్కరించుకుందామని సూచించారు. సంఘంలో కొంతమంది వ్యక్తులు నచ్చకపోతే వారిని మార్చుకునే అవకాశం ఉందని, అంతేగానీ మొత్తం సంఘాన్నే రెండుగా చీల్చడం సరికాదన్నారు. ఎప్పటిలాగే మున్నూరు కాపు కులస్తులంతా ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు సాగాలని రాజులు పిలుపునిచ్చారు. సంఘాన్ని రెండుగా చీలుస్తామంటూ ఇటీవల వాట్సాప్ మాధ్యమాల్లో కొంతమంది సందేశాలు పంపుతున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. కులస్తుల మధ్య విభేదాలు సృష్టించి చిచ్చుపెట్టే ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ గుర్తించి తిప్పికొట్టాలని కోరారు. సంఘం ఐక్యతే కులస్తుల బలమని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘ ప్రయోజనాలను దెబ్బతీయడం ఎవరికీ మంచిది కాదన్నారు. విభేదాలు ఉంటే వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని,



అందరూ కలిసి సంఘ అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజయ్య, మధుసూదన్, నారాయణ, పాపయ్య, ప్రవీణ్, మల్లేశం, యాదగిరి, సత్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వాహనంలో ఎంపీ, ఎమ్మెల్యే

▲ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒకటైన నాయకులు

▲ ప్రశంసలు కురిపిస్తున్న ప్రజలు - ఆశ్చర్యానికి గురైన రెండు పార్టీల కార్యకర్తలు



**దుబ్బాక , ఆగస్టు 31 ( ప్రజా జ్యోతి)** ఇప్పటి వరకు దుబ్బాక నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా బీఆర్ఎస్ - బీజేపీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒకే కార్యక్రమానికి వచ్చారంటే చాలు.. కార్యకర్తల నినాదాలు, ఉద్రిక్తత, భారీ పోలీసు బందోబస్తు సాధారణంగా కనిపించేవి. వాటన్నింటికీ భిన్నంగా సోమవారం జరిగిన పరిణామం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. అక్బర్ పేట - భూంపల్లి మండలం రామేశ్వరశీపల్లి, భూశీపల్లి గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ఒకే వాహనంలో వచ్చి కలిసి వచ్చారు. ఒకరికొకరు ఆప్యాయంగా మాట్లాడుకోవడం, ఒకరికొకరు కొబ్బరికాయలు అందించుకోవడం, అభివృద్ధి పనులను సంయుక్తంగా ప్రారంభించడం, అదే వాహనంలో కలిసి ప్రయాణించడం చూసి కార్యకర్తలే ఆశ్చర్యపోయారు. ఎమ్మెల్యే, ఎంపీతో పాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కూడా ఒకే వేదికపై ఉన్నారు. ఎలాంటి పోలీసు బందోబస్తు లేకుండా, ఎలాంటి గొడవలు లేకుండా కార్యక్రమాలు ప్రశాంతంగా సజావుగా జరిగాయి. పార్టీలు వేరైనా, ఎజెండాలు వేరైనా అభివృద్ధి విషయంలో ఒకటిగా ఉండాలనే వారి నిర్ణయంపై నియోజకవర్గ ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



## ప్రమీల కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి




**చేర్యాల ఆగస్టు31(ప్రజాజ్యోతి):** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ కరెడ్ల రాంరెడ్డి సతీమణి ప్రమీల ఇటీవల మృతి చెందడంతో సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆకునూరు గ్రామానికి విచ్చేసి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమీల కుమారుడు కరెడ్ల రాజేశ్వర్‌రెడ్డిని ఓదార్చి, ప్రమీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్, మత్స్యశాఖ మాజీ చైర్మన్ బోయిని రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆకుల రాజు, మాజీ ఎంపిటీసీలు సుంకరి శ్రీధర్, పల్లె కనకయ్య, పార్టీ నాయకులు కోయినేని నరసయ్య, మల్కాజిగిరి కార్పొరేటర్లు వై. ప్రేమ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ ఎస్.ఆర్. ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.ఎన్.వి. సతీష్‌కుమార్, సత్యనారాయణ, బాబన్న, సుంకు శ్రీనివాస్, రాందాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న దోమ మండల కాంగ్రెస్ నాయకులు, మోత్కూర్ గ్రామ పెద్దలు



**దోమ ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఎడ్ల రాములు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్దిదారునికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాములు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్,

మోత్కూర్ గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్,వికారాబాద్ జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్,గోపాలమిత్ర ఎర్ర సారంగి,పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేశం,అడ్వకేట్ ఇంద్రసేన్,వార్డు మెంబర్ సంపెల్లి చెన్నయ్య మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి,గుండుమల్ల మొగులయ్య,కె.నరేష్ మరియు దోమ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్,మోత్కూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాఘవేందర్, రిపోర్టర్ కె. మహేందర్ జీ,రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ మల్లయ్య,గూళ్ళ గుర్రప్ప తదిరులు పాల్గొన్నారు.

## 58 ఏళ్లు దాటినోళ్లకు పింఛన్లు ఇవ్వాలి

**- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**
**- ప్రజావాణిలో బిజెపి నేతల వినతి**





**చేవెళ్ల, ఆగస్టు 31(ప్రజా జ్యోతి) :** 58 ఏళ్లు పైబడిన అర్హులైన వృద్ధులకు కొత్తగా వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 58 ఏళ్లు పైబడిన అర్హులకు వృద్ధాప్య పింఛన్లు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. కొత్త పింఛన్ల మంజూరుపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడంతో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని అనంత్ రెడ్డి తెలిపారు. పింఛన్ కోసం అర్హులైన వృద్ధులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎదురుచూస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం చేయూత పథకం కింద వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు తదితర అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. అదే విధంగా 58 ఏళ్లు పైబడిన అర్హులైన వృద్ధుల నుంచి కూడా దరఖాస్తులు స్వీకరించి పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. వృద్ధుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్ దేవుని ఎర్రవల్లి మీనాక్షి సత్యనారాయణ, చేవెళ్ల మున్సిపల్ జనరల్ సెక్రటరీ పత్తి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పిసరి శ్రీకాంత్‌రెడ్డి, బీజేపీ నాయకులు గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, సామ కృష్ణారెడ్డి, శ్రీకాంత్, కరుణాకర్, కరికె రవి, ప్రకాష్, గణేష్, పాగా వెంకటేష్, రాజు, చంద్రయ్య, జైసింహారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాపింగ్, లాజికల్ ఎర్రర్ల సవరణకు అవకాశం

**- మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలు మున్సిపల్ కార్యాలయంలో నమోదు**
**- వయస్సు, తల్లిదండ్రుల వివరాలు, కుటుంబ సభ్యుల మ్యాపింగ్ లోపాలపై ధ్రువీకరణ పత్రాలు బిఎల్ఓలు సేకరణ**
**- మున్సిపల్ కమీషనర్ మల్లేష్**



**పరిగి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు నోటీసులు అందజేస్తున్నామని మున్సిపల్ కమీషనర్ కే. మల్లేష్ తెలిపారు. సోమవారం 13 వ వార్డులో కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ తో కలిసి సందర్శించిన కమీషనర్ మ్యాపింగ్ కాని ఓటర్లు మున్సిపల్ కార్యాలయంలో తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఎన్యూమరేషన్ పత్రాల్లో నమోదైన లాజికల్ ఎర్రర్ల సవరణ కోసం అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల సంఘం నిర్ధారించిన గడువు లోగా సమర్పించాలని కోరారు.

ఎన్యూమరేషన్ పత్రాల్లో ఓటర్లు పేర్కొన్న వివరాల ఆధారంగా తల్లిదండ్రులు--పిల్లల మధ్య వయస్సు తేడా 15 సంవత్సరాల కంటే తక్కువగా లేదా 50 సంవత్సరాల కంటే ఎక్కువగా ఉండటం, ఓటరు--తాత లేదా నానమ్మల మధ్య వయస్సు తేడా 40 సంవత్సరాల కంటే తక్కువగా నమోదవడం వంటి లోపాలు గుర్తించబడ్డాయని, అలాగే ప్రస్తుత ఓటరు జాబితాలోని తండ్రి పేరు, 2002 నాటి ఓటరు జాబితాలోని పేరుతో సరిపోలకపోవడం, ఒకే తల్లిదండ్రులకు చెందిన పిల్లల మధ్య వయస్సు తేడా 9 నెలల కంటే తక్కువగా ఉండటం, ఓటరు పేర్లు అలాగే కుటుంబ వివరాల్లో వ్యత్యాసాలు ఉండటం వంటి అంశాలపై విచారణ చేపడుతున్నారని అన్నారు. ఈ లోపాలతో మ్యాపింగ్ అయిన ఓటర్లకు నోటీసులు జారీ చేసి వివరణలు, ధ్రువీకరణ పత్రాలు బీఎల్ఓలు నుస్రత్ ఫాతిమా, నర్సమ్మ కు సమర్పించాల్సిందిగా తెలిపారు. కౌన్సిలర్ మాట్లాడుతూ13వ వార్డులోని సిద్ధార్థ స్కూల్ దగ్గర ప్రత్యేకంగా పత్రాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఓటర్లందరూ గడువులోగా తమ పత్రాలు సమర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వాలే శంకర్, యూసుఫ్దిన్, అంజద్ అలాగే బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.


## మ్యాపింగ్, లాజికల్ ఎర్రర్ల సవరణకు అవకాశం

**- మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలు మున్సిపల్ కార్యాలయంలో నమోదు**
**- వయస్సు, తల్లిదండ్రుల వివరాలు, కుటుంబ సభ్యుల మ్యాపింగ్ లోపాలపై ధ్రువీకరణ పత్రాలు బిఎల్ఓలు సేకరణ**
**- మున్సిపల్ కమీషనర్ మల్లేష్**





**పరిగి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు నోటీసులు అందజేస్తున్నామని మున్సిపల్ కమీషనర్ కే. మల్లేష్ తెలిపారు. సోమవారం 13 వ వార్డులో కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ తో కలిసి సందర్శించిన కమీషనర్ మ్యాపింగ్ కాని ఓటర్లు మున్సిపల్ కార్యాలయంలో తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఎన్యూమరేషన్ పత్రాల్లో నమోదైన లాజికల్ ఎర్రర్ల సవరణ కోసం అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల సంఘం నిర్ధారించిన గడువు లోగా సమర్పించాలని కోరారు.

ఎన్యూమరేషన్ పత్రాల్లో ఓటర్లు పేర్కొన్న వివరాల ఆధారంగా తల్లిదండ్రులు--పిల్లల మధ్య వయస్సు తేడా 15 సంవత్సరాల కంటే తక్కువగా లేదా 50 సంవత్సరాల కంటే ఎక్కువగా ఉండటం, ఓటరు--తాత లేదా నానమ్మల మధ్య వయస్సు తేడా 40 సంవత్సరాల కంటే తక్కువగా నమోదవడం వంటి లోపాలు గుర్తించబడ్డాయని, అలాగే ప్రస్తుత ఓటరు జాబితాలోని తండ్రి పేరు, 2002 నాటి ఓటరు జాబితాలోని పేరుతో సరిపోలకపోవడం, ఒకే తల్లిదండ్రులకు చెందిన పిల్లల మధ్య వయస్సు తేడా 9 నెలల కంటే తక్కువగా ఉండటం, ఓటరు పేర్లు అలాగే కుటుంబ వివరాల్లో వ్యత్యాసాలు ఉండటం వంటి అంశాలపై విచారణ చేపడుతున్నారని అన్నారు.

ఈ లోపాలతో మ్యాపింగ్ అయిన ఓటర్లకు నోటీసులు జారీ చేసి వివరణలు, ధ్రువీకరణ పత్రాలు బీఎల్ఓలు నుస్రత్ ఫాతిమా, నర్సమ్మ కు సమర్పించాల్సిందిగా తెలిపారు. కౌన్సిలర్ మాట్లాడుతూ13వ వార్డులోని సిద్ధార్థ స్కూల్ దగ్గర ప్రత్యేకంగా పత్రాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఓటర్లందరూ గడువులోగా తమ పత్రాలు సమర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వాలే శంకర్, యూసుఫ్దిన్, అంజద్ అలాగే బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.


## ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహణ






**కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావురుగళ్ళ బసప్పకు ఘన సన్మానం**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 31 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మావురుగళ్ళ బసప్ప ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు, మండలాధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు,బంధుమిత్రులు హాజరై బసప్పకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. బసప్ప తన ఉద్యోగ జీవితంలో విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఆయన సేవలు అభినందనీయమని అన్నారు.వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,సహచర ఉద్యోగులు బసప్పతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను ప్రశంసించారు.అనంతరం బసప్పను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం బసప్ప కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అధికారులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా ముగిసింది.

## బంగారం ఎత్తుకెళ్లిన నిందితుడి అరెస్టు





**- త్వరలోనే మరో నేరస్తుడిని పట్టుకుంటాం**
**- స్వాధీనం చేసుకున్న బంగారం**
**- వివరాలు వెల్లడించిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్**

**తాండూరు ఆగస్టు 31 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణం లో పట్టపగలు జరిగిన దొంగతనం కేసులో ఒక నిందితుడిని అరెస్ట్ చేసి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ వెల్లడించారు.సోమవారం రోజు తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని వాల్మీకి నగర్‌లో రెండు రోజుల క్రితం జరిగిన దొంగతనం ఘటనలో ఇద్దరు వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించడం జరిగిందన్నారు. వివరాల్లోకి వెళితే వాల్మీకి నగర్ లో నివాసం ఉంటున్న ఒక మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్నట్లు గమనించి గతంలో పనిమనిషిగా ఉన్న మహిళా భర్త మొగులప్ప, స్నేహితుడైన సంజీవ్ తో కలిసి ఆయింటికి వెళ్లారని చెప్పారు. అదే సమయం లో ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించి మహిళా మెడలో ఉన్న బంగారు నల్లపూసల దండ, పుస్తెల తాడు ను బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారని చెప్పారు. ఈ విషయమై బాధితురాలు తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సిఐ వివరించారు.దర్యాప్తులో భాగంగా ఇద్దరు నిందితుల్లో ఒకరైన సంజీవ్‌ను పట్టణం లోని శివాజీ చౌక్ వద్ద ఉదయం అందాజ 10 గంటల సమయంలో పోలీసు సిబ్బంది గమనించి పట్టుకున్నారని చెప్పారు. ఆ వ్యక్తి వద్ద నుండి బంగారు ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారమన్నారు. అనంతరం నిందితుడు సంజీవ్‌ను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించబడిందని వివరించారు.ఈ కేసులో మరో నిందితుడైన మొగులప్ప ప్రస్తుతం పరారీలో ఉన్నాడని అతని కోసం పోలీసులచే గాలింపు చర్యలు కొనసాగిస్తున్నమ్మన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయడంతో మీ విలువైన ప్రాణాలు, బంగారం ఆభరణాలను రక్షించుకున్న వారు అవుతారని చెప్పారు. ఆ ప్రాంతంలో ఒకటికి రెండుసార్లు తిరగడంతోనే పూర్తి సమాచారం సేకరిస్తారని అనుమానం కూడా వ్యక్తం చేశారు.

## అయ్యప్ప సొసైటీ లోని అక్రమ కట్టడాలను

# ఎందుకు ఆపడం లేదు?

- ఉన్నతాధికారులకు అయ్యప్ప సోసైటీలోని అక్రమ కట్టడాలు కనిపించడం లేదా
- అంజయ్య నగర్ లోనే అక్రమ కట్టడాలు కనిపిస్తున్నాయా

**శేరిలింగంపల్లి,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** ఏదైనా సంఘటన జరిగిన తర్వాత అధికారులు అందరూ వచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టే బదులు సంఘటన జరగకముందే ప్రమాదాలను పసిగట్టి ప్రమాదాలను జరగకుండా నివారించిన నాడే చక్కటి అధికారులని ప్రజలు అనుకుంటారు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి సిఎంసి కమిషనర్ సృజన మేడం కి సూచన తమరికి తమరి విధుల పట్ల బాధ్యత ఉంటే ఈరోజు అనుమతులు లేవు అని 50 నుంచి 60 గజాల ఇల్లులను ప్రమాదపు అంచులలో ఉన్నాయి అని తమరు ఎలాగైతే కుల కొడుతున్నారో అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 4000 వేల గజములు 2000 వేల గజములు 500 గజములలో అయ్యప్ప సొసైటీలో భారీ నిర్మాణాలు ప్రతిభవనానికి సెల్లార్ తో పాటు 10 అంతస్తులు వేస్తున్నారు ఇట్టి అక్రమ నిర్మాణాలన్నీ తమరి సిఎంసి ఆఫీస్ చుట్టే నిర్మాణం అవుతుంటే తమరికి కనిపించడం లేదా అని నేను మీడియా ద్వారా తమరికి తెలియపరుస్తున్నాను ఎందుకు తమరు అనుమతులు లేని అయ్యప్ప సొసైటీలో అక్రమ బిల్డింగ్ల పైన చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత తమరిపై ఉంది తమరి కిందిస్థాయి మాదాపూర్ డివిజన్ అధికారి డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ కి మేము లిఖితపూర్వకంగా పలుమార్లు ఫిర్యాదు చేసిన గాని ఆయన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఫిర్యాదుదారులను మానసికంగా అవమాన పరుస్తూ మీరు ఎందుకు ఫిర్యాదులు చేస్తారు. మీకు ఏమి అవసరం ప్రభుత్వం ఇలాగే నడుస్తుంది అని మాకే హెచ్చరిస్తున్నాడు







కావున తమరు చేసే పని తమరికే కాక ప్రజలకు కూడా నచ్చాలి అని మీడియా ద్వారా తమరికి తెలియపరుస్తున్నాను.నేను ప్రజావాణిలో అయ్యప్ప సొసైటీ లోని అక్రమ కట్టడాలు దాదాపు 70 నుంచి 80 మధ్యలో నడుస్తున్నాయని ప్లాట్ నంబర్లతో సహా ఫోటో లతో సహా లిఖితపూర్వకంగా ప్రజావాణిలో తమరికి ఫిర్యాదు చేసినాను ఇట్టి ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని వచ్చే వారం రోజులలో అయ్యప్ప సొసైటీలోని అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతున్నాను లేనిపక్షంలో మేము భారీ ఎత్తున ధర్నా చేసి మా బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి భారీ ఎత్తున ధర్నా చేపడతామని తమరికి మీడియా ద్వారా తెలియపరుస్తున్నాను.

అలాగే ప్రతి అక్రమ నిర్మాణం వద్ద అనధికారికంగా భారీ ఎత్తున నిర్మాణదారులను భయపెట్టించి తమరి కిందిస్థాయి అధికారులతో పాటు ప్రైవేట్ సైన్యం కూడా వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది కావున ఈ వసుల్ల పర్వం కూడా వెంటనే నిలిచిపోవాలంటే తమరు అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయాలని మీ మిద్దెల మల్లారెడ్డి కోరుతున్నారు.

## స్మార్ట్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**నేడు ఐదు గ్రామాల రైతు వేదికల్లో ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**




**పరిగి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్, ఖుదావన్‌పూర్, మాదారం, చిగురాలపల్లి, సయ్యద్‌పల్లి గ్రామాల ప్రజలకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1న నిర్వహించనున్నట్లు మండల రెవెన్యూ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామాల రైతు వేదికల్లో ఈ కార్యక్రమం జరగనుంది.

పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అలాగే పరిగి మున్సిపల్ పరిధికి సంబంధించిన స్మార్ట్ కార్డుల పంపిణీ తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.


ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న దోమ మండల కాంగ్రెస్ నాయకులు,మోత్కూర్ గ్రామ పెద్దలు

**దోమ ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఎడ్ల రాములు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్దిదారునికి శుభాకాంక్షలు



తెలిపారు.ఈ సందర్భంగా రాములు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులకు


## హైదరాబాదీ శైలిలో డాబర్ ఇండియా కొత్త ప్రచారం



**హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** డాబర్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన ఎయిర్ ఫ్రెషనర్ బ్రాండ్ ఓడోనిల్ 'బాత్రూమా మే ఓడోనిల్ నాకో, తో ఆప్కో బద్నామీ హో రహీ హోగీ కహీ' పేరుతో హైదరాబాద్ కేంద్రంగా కొత్త ప్రచార చిత్రాన్ని విడుదల చేసినట్లు డాబర్ ఇండియా హోమ్ కేర్ మార్కెటింగ్ హెడ్ వైభవ్ రాఠీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాదీ హాస్యం, స్థానిక భాష, రోజువారీ సామాజిక పరిస్థితులను మేళవిస్తూ బాత్రూమ్ తాజాదనం ప్రాముఖ్యతను ఈ ప్రచారం చాటి చెబుతోందని అన్నారు. స్థానిక హాస్యం, సంభాషణలు, సామాజిక పరిశీలనలతో హైదరాబాద్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా అనుసంధానమయ్యేలా ఈ ప్రచారాన్ని రూపొందించామని తెలిపారు. ఈ ప్రచారం టెలివిజన్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, ప్రాంతీయ కంటెంట్ క్రియేటర్ల భాగస్వామ్యంతో విస్తరించనుందని పేర్కొన్నారు.

## ఐహెచ్ఎం హైదరాబాద్‌లో రెండు పుస్తకాల ఆవిష్కరణ

**సమస్త ప్రిన్సిపల్ సంజయ్ ఠాకూర్**



**శేరిలింగంపల్లి, ఆగస్టు31 (ప్రజాజ్యోతి) 15 :** స్మార్ట్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి నేడు ఐదు గ్రామాల రైతు వేదికల్లో ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ పరిగి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి): పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్, ఖుదావన్‌పూర్, మాదారం, చిగురాలపల్లి, సయ్యద్‌పల్లి గ్రామాల ప్రజలకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1న నిర్వహించనున్నట్లు మండల రెవెన్యూ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామాల రైతు వేదికల్లో ఈ కార్యక్రమం జరగనుంది. పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అలాగే పరిగి మున్సిపల్ పరిధికి సంబంధించిన స్మార్ట్ కార్డుల పంపిణీ తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

### అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి ):
ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత శాఖల అధికారు



లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 172 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించారు.ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన సమస్య పరిష్కారం అయ్యేలా ప్రతి శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రారంభం

కరీంనగర్ టౌన్, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి )
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా వివిధ రకాల పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకోవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని ఆద్యా క్యాంపస్‌లో అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఘనంగా ప్రారంభించారు. కార్యక్ర



మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవాళికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని, ప్రతి ఒక్కరూ దీనిని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ పనులను పూర్తి చేయడానికి ఏఐ ఎంతగానో ఉపయోగపడు తుందని, తద్వారా సమయం వృథా కాకుండా, ఖర్చులు కూడా తగ్గుతాయని తెలిపారు.విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను బాధ్యతాయుతంగా, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించ డంతో పాటు తమ విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి ఏఐను ఉపయోగించుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.కళాశాలలో నిర్వహించే వివిధ పరీక్షలకు సంబంధించిన విశ్లేషణలను కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఏఐ కీలక సమాచారాన్ని అందించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా ఐఐటీ, నీట్ వంటి పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఇది ఎంతో మేలు చేస్తుందని డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను సద్వినియోగం చేసుకుని దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సాఫ్ట్‌వేర్ ప్రతినిధులు విష్ణు, ముఖేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, సదాచారి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అనూహ్య స్పందన

ఎండపల్లి, ఆగస్టు 31, ప్రజా జ్యోతి:
ప్రజా సమస్యల పరిష్కారానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఎంపీడీవో



డి.కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 12 అర్జీలను సమర్పించారు. అధికారులు దరఖాస్తులను స్వీకరించి, సమస్యల వివరాలను పరిశీలించారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ తో పాటు మండలంలోని పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు,

## ఆధార్ తప్పిదంతో బోదకాలు పింఛన్‌కు బ్రేక్ ?

### పింఛన్ పునరుద్ధరించాలని ప్రజావాణిలో వినతి

ఎండపల్లి, ఆగస్టు 31, ప్రజా జ్యోతి:
ఆధార్ నంబర్ తప్పుగా నమోదైన కారణంగా నిలిచిపోయిన ఫైలేరియా (బోదకాలు) పింఛన్‌ను పునరుద్ధరించాలని మండలంలోని గుల్లకోటకు చెందిన లబ్ధిదారులు గొల్లపల్లి మల్లవ్వ ,ఇండ్ల వెంకయ్య, వనం పుష్పలత , సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. పింఛన్ డేటాలో ఆధార్ నంబర్ తప్పుగా నమోదైందని, దీంతో పింఛన్ నిలిచిపోయిందని , అధికారులు ఆధార్ వివరాలను సరిచేసి తమ పింఛన్‌ను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను వేడుకున్నారు,



# గల్లీగల్లీకి రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తాం

### తెలుగు రాష్ట్రాల్లోనే కరీంనగర్ ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం

### రూ.840 కోట్ల యూసీఎఫ్ నిధులతో నగర రూపురేఖలు మారుస్తాం:

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 31( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో గల్లీగల్లీకి నూతనంగా రోడ్లు,



డ్రెయిన్లు నిర్మించి నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నామని, వాటితో కరీంనగర్‌ను అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాల్లోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు.
కరీంనగర్ 45వ డివిజన్ మంకమ్మతోటలోని ఎమ్మెల్సీ గోపాల్‌రావు బిల్డింగ్ సమీపంలో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టనున్న డ్రెయిన్ పైప్‌లైన్, సీసీ రోడ్డు పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.
అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ కార్పొరేషన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. కేంద్రం నుంచి ఇప్పటికే రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులు తీసుకొచ్చామని, మరో రూ.30 కోట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. కేంద్ర పెద్దలను ఒప్పించి కరీంనగర్‌ను అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) జాబితాలో చేర్పించి రూ.840 కోట్ల నిధులు సాధించినట్లు వెల్లడించారు.యూసీఎఫ్ నిధుల్లో రూ.630 కోట్లతో సుమారు 50 కిలోమీటర్ల మేర 40 అడుగులు, అంతకంటే ఎక్కువ వెడల్పుతో మోడల్ రోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. జిల్లా కోర్టు, సివిల్ ఆసుపత్రి, గీతాభవన్ ప్రాంతాల్లో మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ బస్‌స్టేషన్ వద్ద హైదరాబాద్ ఉప్పల్ తరహాలో స్కైవాక్ నిర్మించనున్నట్లు తెలిపారు. నగరంలోని ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లను గుర్తించి వాటిని సుందరీకరించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు 130 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసి వినియోగంలోకి తీసుకురానున్నట్లు బండి సంజయ్ తెలిపారు. చిన్నపాటి వర్షానికే పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.130 కోట్లతో సుమారు 80 కిలోమీటర్ల మేర స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించినట్లు చెప్పారు.కరీంనగర్‌లో ప్రధాన సమస్యగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.80 కోట్లతో ఘన వ్యర్థాల సమగ్ర నిర్వహణ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు వెల్లడించారు. నగరంలో ఉత్పత్తయ్యే చెత్తను సేకరించి బదిలీ కేంద్రాలకు తరలించి, ప్రాసెసింగ్ యూనిట్లలో వేరు చేసి, రీసైక్లింగ్ అనంతరం శాస్త్రీయ పద్ధతిలో పారవేసే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.గత ఏడేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినట్లు బండి సంజయ్ పేర్కొన్నారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ ఐ ఆర్ కు నిరసనగా కాంగ్రెస్ ఆందోళన

కరీంనగర్ టౌన్, ఆగస్టు 31( ప్రజాజ్యోతి )
లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ సిటీ కోత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు



చేయడాన్ని నిరసిస్తూ కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపట్టింది. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. హల్ద్వానీలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ర్యాలీ వేదిక వద్ద బీజేపీ–ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కులతత్వ ధోరణితో వ్యవహరించడాన్ని రాహుల్ గాంధీ ఖండించారని, దీనికి ప్రతిగా ఆయనపై బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా కేసు నమోదు చేయించిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలను అవమానించిన వారిపై చర్యలు తీసుకోకుండా, వారిని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడం బీజేపీ దుర్మార్గానికి నిదర్శనమన్నారు. కుల ఆధారిత వివక్ష, దళితులపై అఘాయిత్యాలను ప్రశ్నిస్తే అణచివేయాలని చూడటం బీజేపీ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ప్రభుత్వ ప్రేరేపిత వేధింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని, సామాజిక న్యాయం, రాజ్యాంగ సమానత్వం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ను వెంటనే ఎత్తివేసి, అసలు ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేషన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులతో పాటు సిరాజ్ హుస్సేన్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, పర్వత మల్లేశం, కాంతల జగన్ రెడ్డి, వరాల నర్సింగం, ఆకుల ఉదయ్, ముసుకు ఉపేందర్ రెడ్డి, విక్రమ్, కొమ్మెర రవీందర్ రెడ్డి, దిండిగాల మధు, లాయికు, ఖలీముద్దీన్, మూల కృష్ణారెడ్డి, గుర్రం వాసు, కిమ్ ఫహాద్, అబ్దుల్ రహమాన్, అమీర్, వంగల విద్యాసాగర్, మేకల నరసయ్య, సత్తినేని శ్రీకాంత్, సిరిపురం లావణ్య నాగప్రసాద్, బషీరుద్దీన్, అబ్దుల్ గని, గడప అజయ్, గడప శ్రీనివాస్, మాలోతు మహాలక్ష్మి, శిల్ప, పెంట శేఖర్, సుకుర్, ఇమ్రాన్ ఘని తదితరులు పాల్గొన్నారు.

## అరెకటిక సంక్షేమ సంఘం భవనానికి భూమిపూజ నిర్వహించిన విప్

వేములవాడ,ఆగస్ట్,31:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న వేములవాడ మండల అరెకటిక సంక్షేమ సంఘం భవనానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు.





సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం. రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు. రాకేష్, కౌన్సిలర్లు తోట.రాజు, శేఖర్, శ్రీనివాస్, తుమ్.మధు, నాయకులు కూరగాయల. కొమురయ్య, ప్రసాద్, రమేష్, రాజు, మల్లేశం, విష్ణు, సిరిగిరి. శ్రీకాంత్, గుమ్మడి.రాజేష్ గౌడ్, దూలం.భూమేష్‌తో పాటు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వేములవాడ,ఆగస్ట్,31, ప్రజాజ్యోతి:
శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30 తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారు తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు , సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధిదంగా డి.జె వినియోగించారాదని తెలిపారు.శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## 10వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి కృషి చేస్తా ...!

### రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి):
నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు జగిత్యాల నియోజకవర్గానికి 10వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం రాయికల్ పట్టణానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు తాటిపాముల మంజూష రాజశేఖర్,మండలంలోని చింతలూరు





గ్రామానికి చెందిన కండ్ల పెల్లి భీమరాజు నర్సయ్య, రామజీపేట గ్రామానికి చెందిన సుర మౌనిక విజయ్, కమిరె లక్ష్మి రాజం,ఇటిక్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల కిష్టమ్మ లక్ష్మయ్య లకు చెందిన ఇందిరమ్మ గృహప్రవేశాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి కానుకలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి మొదటి విడత 3500, 2వ విడత 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు.గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పండగ వాతావరణం నెలకొందన్నారు. జగిత్యాల పట్టణానికి 4500 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేసిన కేసీఆర్ కు అదేవిదంగా మౌలిక సదుపాయాలు కల్పన కోసం 36 కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి లకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు. రేవు దాటాక తెప్ప తగిలేసే రకం కాదు నేను అని జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ రెండు చేకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఒక్కో గ్రామానికి 20 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా దాదాపు 1 కోటి రూపాయల నిధులు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ అయ్యాయన్నారు.గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఇండ్ల మంజూరు చేయలేక పోయామని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపేల్లి గంగారెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి,సర్పంచులు వనిత రమేష్, బెజ్జంకి మోహన్,



అంజన్న,మల్లేశం,బోదాసు చంద్రశేఖర్,నీరటి శ్రీనివాస్,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం రాజేందర్,నాయకులు కోల శ్రీనివాస్,తంగెళ్ల రమేష్,అచ్యుత్ రావు,గన్నే రాజరెడ్డి,మహేందర్ బాబు,మచ్చ శేఖర్,మురళి,రాజేష్,ముఖీద్,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,సామల్ల వేణు,జలెందర్,గుజ్జుల మోహన్ రెడ్డి బొలిశెట్టి నారాయణ భూమేష్,పడిగేల నర్సింహా,అంబల్ల రాంరెడ్డి దొంగ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

### ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 31( ప్రజా జ్యోతి):
ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిరా గ్రామంలో సోమవారం కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్ రమేష్ పాల్గొని గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు .ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని ఫోన్ కాల్స్ మెసేజ్‌ను నమ్మవద్దు వ్యక్తిగత వివరాలు బ్యాంక్ ఖాతా వివరాలను ఫోన్లో ఓటీపీలు చెప్పవద్దని సూచనలు చేశారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం గాంజా వంటి వాడ రాదని తాగి డ్రైవింగ్ చేయవద్దని యువతకు వివరించారు.



# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

★ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

★ ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల



అర్జీలను స్వీకరించారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లాలో ఉన్న విద్య, వైద్య, ఇతర అంశాలను సూచిస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, జిల్లా పరిధిలో సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ పంచాయతీకి చెందిన సంతోష్ లకావత్ గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన కాలంలో సుమారు 9 లక్షల రూపాయల వరకు జరిగిన బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ, ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిప్యూటీ సీఈఓ ఖమ్మంకు రాస్తూ సెప్టెంబర్ 9 నాటికి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామానికి చెందిన పాశం నాగేశ్వరరావు తన కుమార్తె పాశం ప్రియమణిని లంకపల్లి బిసి గురుకులం నుంచి రెబ్బవరం బీసీ గురుకులం పాఠశాలకు మార్చాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బిసి సంక్షేమ అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన జోగుపర్తి బుచ్చమ్మ తన భర్త మరణించిన తర్వాత తనకు తెలియకుండా భర్త పేరు మీద ఉన్న ఆరు ఎకరాల 30 గుంటల భూమి తన కుమారుడు, కోడలు వారి పేరు మీద పాస్ పుస్తకం చేయించుకున్నారని, ఇప్పుడు తన సంరక్షణకు కూడా ఎటువంటి సహాయం చేయడం లేదని తన పోషణ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# రేగులగూడెంలో పంట కుంటల శంకుస్థాపన

★ సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి



**కారేపల్లి, ఆగస్టు 31, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ లో సోమవారం ఈసం మోతివీరస్వామి ఆధ్వర్యంలో ఎల్లబోయిన నాగేశ్వరరావు కి మంజూరైన పంట కుంట ను (పారంపాడు) శంకుస్థాపన చేసినారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంట కుంటలను ఐదు ఎకరాల లోపు ఉన్న రైతు కి జాబ్ కార్డు ఉన్నవారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నీటి పొదుపు సంరక్షణలో భాగంగా పంట కుంటల వలన నీటిని నిలువ చేసుకొని పంటలు పండించుకోవడానికి, చేపల పెంపకానికి, సాగు కి భూగర్భ జలాలను పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. అర్హులైనటువంటి రైతులు గ్రామపంచాయతీ ఆఫీసులో లేదా వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పంట కుంటల కి ప్రభుత్వమే ఉచితంగా 96 వేల రూపాయలను మంజూరు చేస్తుంది. కాబట్టి గ్రామపంచాయతీలో రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీసం రవికుమార్, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఈసంభద్రం, పిట్టల వెంకటేశ్వర్లు, చిన్న వెంకన్న, అడప వెంకటేశ్వర్లు, పిట్టల మధు, పోలె బోయిన శ్రీను, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి ముస్లిం స్మశానవాటికకు అనుమతులు మంజూరు చేయాలి

★ 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యను తక్షణమే పరిష్కరించాలి

★ మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 31 ( ప్రజా జ్యోతి)** జిల్లాలోని చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో ముస్లిం స్మశానవాటిక (కబరస్థాన్) ఏర్పాటుకు గుర్తించిన ప్రభుత్వ భూమికి తక్షణమే అనుమతులు మంజూరు చేసి ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా కోరారు. సోమవారం చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం యాకూబ్ పాషా మాట్లాడుతూ వెంకటేశ్వర కాలనీ, రామాంజనేయ కాలనీ, రామ్‌నగర్, విద్యానగర్ కాలనీ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో పేద ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి ప్రత్యేకంగా స్మశానవాటిక లేకపోవడంతో మరణాలు సంభవించిన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని యాకూబ్ పాషా తెలిపారు.ముస్లింలకు స్మశానవాటిక కోసం ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరుతూ 2022 జనవరి 17న 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో, అదే ఏడాది ఫిబ్రవరి 28న ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేశామని తెలిపారు , అనంతరం కొత్తగూడెం ఆర్డీవో ఆర్సీ నంబర్ జీ/576/2022, తేదీ 30-09-2022 ద్వారా జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. చుంచుపల్లి తహసీల్దార్ నివేదిక ప్రకారం వెంకటేశ్వర కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 137/1లో సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో ఎలాంటి ఆక్రమణలు లేని అనువైన ప్రభుత్వ భూమిని ముస్లిం ఖనన వాటిక కోసం గుర్తించినట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన స్థల మ్యాప్ కూడా అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించి నివేదికలు సమర్పించినప్పటికీ,2022 నుంచి పలుమార్లు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు అనుమతులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికే భూమిని గుర్తించి నివేదిక సమర్పించినందున ఇకపై జాప్యం చేయకుండా సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.దసర్వే నంబర్ 137/1లో గుర్తించిన ఒక ఎకరం ప్రభుత్వ భూమిపై నిర్ణీత కాలవ్యవధిలో చర్యలు చేపట్టి, తీసుకున్న చర్యలను తెలియజేయాలని ప్రజావాణి నోడల్ అధికారిని కోరినట్లు తెలిపారు, 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు ప్రజావాణి వ్యవస్థ ద్వారా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఆరిఫ్ ఖాన్, హుస్సేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాల పంపిణీ



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 31 ,(ప్రజా జ్యోతి)** పాల్వంచ మండలంలోని బసవతారక కాలనీ గ్రామపంచాయతీ లో గల ప్రాథమిక పాఠశాల, ప్రీ-ప్రైమరీ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బసవతారక కాలనీ సర్పంచ్ జరుపుల కాశమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానోత్ హర్సింగ్, ఉపాధ్యాయురాలు అలివేలు మంగమ్మ, ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, ఆయాలు పాల్గొని విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలను అందజేశారు.

# ప్రజాసేవే పరమావధిగా సమగ్ర అభివృద్ధే లక్ష్యం

★ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

★ అభివృద్ధిలో ఆదర్శంగా ఖమ్మం జిల్లా

★ స్థానిక కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు వరకు బీటీ రోడ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక ప్రకాశ్ నగర్ లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా ఎస్ వి ఎం స్కూల్, దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ,తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని, తాను ఎప్పుడూ పదవులను ఆశించలేదని, కేవలం ప్రజల ఆకాంక్షలు, ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు.స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు.ఖమ్మం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, ఇచ్చిన ఆదరణకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అభివృద్ధి రూపంలో ఆ రుణం తీర్చుకుంటానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి అవసరమైన విద్యా, వైద్య, రహదారుల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.నియోజకవర్గ ప్రజలు కోరిన,తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. రాజకీయ వర్గాలు, కులమతాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అందరి సహకారంతో ఖమ్మం రూపురేఖలు మారుస్తామని మంత్రి అన్నారు.ఖమ్మం పట్టణాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ఏకైక కోరిక అని, నియోజకవర్గంలో రవాణా,తాగునీరు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఖమ్మమేనని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేలా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అంగీకరిస్తే 100 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా రోడ్ల వెడల్పు, అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి అన్నారు.ఖమ్మం పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రూ. 250 కోట్లు మంజూరు చేశారన్నారు. పట్టణంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి, 24 గంటల పాటు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణంలో దౌర్జన్యాలు, కబ్జాలు, అక్రమ కేసులకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడాలన్నారు. తప్పు చేసిన వారికి కఠిన శిక్ష పడాలని, అయితే ఎలాంటి తప్పు చేయని అమాయకులు, పేద ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు వంటి అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతుందని, వాటిని సక్రమంగా నిర్వహించి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఖమ్మం ప్రజలపైనే ఉందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేత్రదానం చేయండి.. మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపండి..

★ అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

★ ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు 41వ నేత్రదాన పక్షోత్సవాలు

★ మరణించిన 6 నుంచి 8 గంటల్లోపు నేత్రదానం చేయాలి

★ ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపు లభించే అవకాశం

★ కళ్లద్దాలు వాడేవారు,మధుమేహం, బీపీ, ఆస్తమా ఉన్నవారు కూడా నేత్రదానం చేయవచ్చు

★ ఐడీఓసీలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు డాక్టర్ పి. శ్రీజతో పాటు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదాన ప్రాధాన్యత, అర్హతలు, నేత్రదానం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఖమ్మం నేత్రనిధి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 41వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేత్రదాన అవగాహన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నేత్రదానం చేయండి -- మరొకరి జీవితంలో వెలుగులు నింపండి అనే సందేశంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.నేత్రదానం ఎవరైనా చేయవచ్చని తెలిపారు. కళ్లద్దాలు వాడేవారు,మధుమేహం,బీపీ,ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడేవారు, కంటిశుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రదానం చేయవచ్చని పేర్కొన్నారు. కామెర్లు, ఎయిడ్స్, బ్లడ్ క్యాన్సర్ కారణంగా మరణించిన వారు నేత్రదానానికి అనర్హులని, ఇతర కారణాలతో మరణించిన వారు ఏ వయస్సులోనైనా నేత్రదానం చేయవచ్చని తెలిపారు.ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేత్రదానం వల్ల మృతదేహం ముఖాకృతిలో ఎలాంటి మార్పు ఉండదని, కంటి పై పొర అయినకార్నియాను మాత్రమే సేకరిస్తారని చెప్పారు. నేత్రదానం చేసిన వ్యక్తి మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, నేత్రదానం ఒక మహత్తర సేవగా గుర్తించాలని కోరారు.మరణించిన వ్యక్తి నుంచి ల6 నుంచి 8 గంటల్లోపు నేత్రాలను సేకరించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. మరణించిన వెంటనే కళ్లను మూసి వాటిపై తడి గుడ్డ లేదా ఐస్ ముక్క ఉంచాలని, తల క్రింద రెండు దిండ్లు ఎత్తుగా ఉంచాలని, ఫ్యాన్‌ను ఆఫ్ చేయాలని సూచించారు. మరణం సంభవించిన వెంటనే ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించడం ద్వారా సకాలంలో నేత్రదానం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.తమ చుట్టుపక్కల ఎవరైనా మరణించి నప్పుడు కుటుంబ సభ్యులను నేత్రదానానికి ప్రోత్సహించి ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించాలని సూచించారు.సర్వేంద్రియానాం నయనం ప్రధానం నేత్రదానం శ్రేష్ఠదానం అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.నేత్రదానం చేసిన వారి భౌతికకాయాన్ని ఖమ్మం పట్టణంలోని ఆసుపత్రుల నుంచి వారి స్వస్థలానికి తరలించేందుకు ఖమ్మం నేత్రనిధి ఆధ్వర్యంలో ఉచిత వ్యాన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. అంతిమయాత్ర సమయంలో వైకుంఠధామం వరకు కూడా ఉచిత వాహన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.నేత్రదానం చేయదలచిన వారు లేదా నేత్రదానానికి సంబంధించిన వివరాల కోసం ఖమ్మం ఐ బ్యాంక్ సెల్ నంబర్లు 9397191919,9247571995 నందు సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు.నేత్రదానంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు,ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేత్రదాన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిబిసిఎస్ డాక్టర్ బి. వెంకట నర్సయ్య,ఆప్తాలమిక్ సిబ్బంది ప్రవీణ్,నరేష్, కౌన్సిలర్ హరిప్రసాద్,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 31,(ప్రజా జ్యోతి)** ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు, సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీ.ఆర్.వో పద్మావతి,హోసింగ్ పీడీ సవయ్ రామ్ తో కలసి స్వీకరించారు. ప్రజావాణిలో ముఖ్యంగా భూ సంబంధిత వివాదాలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం కల్పించిన ముఖ్యమైన వేదిక అని అన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని సూచించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని దమ్మపేట పేట మండలం పట్వారి గూడెం గ్రామానికి చెందిన నడ్డి రాములుతమ గ్రామంలో సర్వే నంబర్ 673 లో 0:30 కుంట్ల వ్యవసాయ భూమి ఉన్నదని అట్టి భూమికి పట్టాదారు పాసుపుస్తకం కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు మంజూరు కాలేదని వారి భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డిఓ కు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన భూక్య నీలావతి పదో తరగతి వరకు చదువుకొని ఉన్నానని, సరైన ఉపాధి లేక కుటుంబ పోషణ భారంగా ఉందని తెలిపారు. అన్నపురెడ్డిపల్లి కేజీబీవీ గురుకుల హాస్టల్ లో ఏదైనా ఉపాధి కల్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా విద్యాశాఖ అధికారి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం పాలకోయ తండా, మంచి కంటి నగర్ చెందిన గ్రామస్తులు మా గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మంచి కంటి నగర్ శివారు పరిధిలో సర్వేనెంబర్ 444 లో ప్రభుత్వ స్థలములో ఐదు కుంటలు స్థలం కేటాయించి మా గ్రామ ప్రజల కోసం స్మశాన వాటిక ఏర్పాటు చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ - సెక్షన్ కు ఎండార్స్ చేశారు.జూలూరుపాడు మండలం కరివారి గూడెం గ్రామానికి చెందిన బోడ అనిల్ తమ గ్రామ రెవెన్యూ పరిధిలో తన తండ్రి పేరు మీద ఉన్న 1-10 గుంటల వ్యవసాయ భూమి ఉన్నదని తెలిపారు. రికార్డులో వేరొకరి పేరు మీద భూమి నమోదు అయి రైతుబంధు వస్తున్నదని, కావున ఈ భూమిని సర్వే చేసి తన తండ్రి గారి పేరు మీద పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జూలూరుపాడు తాహసిల్దార్ ఎండార్స్ చేశారు. పినపాక మండలం జగ్గారం గ్రామానికి చెందిన పండ సురేష్ బాబు తన కుమారునికి గుండాల గురుకులంలో సీటు వచ్చినదని తమ ప్రాంతం నుండి గుండాల చాలా దూరం అవ్వడం వలన వెళ్లి రావడం ఇబ్బంది అవుతున్నదని కావున తమ ప్రాంత పరిధిలో ఉండే గురుకులంలో సీటు ఇప్పించగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్. సి. ఓ కు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శివ కుమార్ కుటుంబానికి జర్నలిస్టుల ఆర్థిక చేయూత

పరకాల, ఆగస్టు 31 ప్రజాజ్యోతి : పరకాలకు చెందిన చట్టం దినపత్రిక జర్నలిస్టు ఓదెల శివకుమార్ తండ్రి బిక్షపతి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పరకాల జర్నలిస్టులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి, తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




శివకుమార్ తండ్రి బిక్షపతి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దుఃఖంలో ఉన్న శివకుమార్ కుటుంబానికి జర్నలిస్టులుగా తమ వంతు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. జర్నలిస్టులు కేవలం వార్తల సేకరణకే పరిమితం కాకుండా, తోటి జర్నలిస్టుల కష్టసుఖాల్లో కూడా పరస్పరం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టు కుటుంబాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు తమకు తోచిన సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యత, సోదరభావంతో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి జర్నలిస్టులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సదాశివపేటలో రూ.50 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా విచారణకు కలెక్టర్ ఆదేశించినా అందని చర్యలు!

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సదాశివపేట పట్టణంలో రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందనే వార్త కలకలం రేపుతోంది. సర్వే నంబర్ 414లోని కమ్మరికుంటకు చెందిన సుమారు 4 ఎకరాల 26 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు





అధికారుల అండదండలతో ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ స్థలంలో అక్రమంగా కమర్షియల్ షెడ్లు, వైన్ షాపులు, తాత్కాలిక గుడారాలు నిర్మించి భారీగా అద్దెలు వసూలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ భూకబ్జాపై చర్యలు తీసుకోవాలని సదాశివపేట మునిసిపాలిటీ మాజీ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్ గతంలో కలెక్టరేట్‌లోని 'ప్రజావాణి'లో జిల్లా కలెక్టర్ ని స్వయంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన కలెక్టరేట్ ఆఫీస్, వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని సదాశివపేట తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు జులై 27న మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ, నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాధితులు, మీడియా ప్రతినిధులు వివరణ కోరగా... కలెక్టర్ ఆఫీస్ నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదంటూ రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సదాశివపేట పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు పెద్దపీట

### – అనామలీస్, నాన్–మ్యాపింగ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలి

### – కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31( ప్రజా జ్యోతి): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి అన్ని మండలాల



తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా గుర్తించిన అనామలీస్, నాన్–మ్యాపింగ్ కేసులకు సంబంధించి ఓటర్లు సమర్పించే అవసరమైన పత్రాలను హియరింగ్‌కు ముందే బీఎల్ఓలు తమ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. హియరింగ్‌కు హాజరైన ఓటర్లు, అధికారులతో కూడిన గ్రూప్ ఫొటోతో పాటు హాజరు పట్టికను కూడా బీఎల్ఓ యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. బీఎల్ఓల యాప్‌లో నమోదైన వివరాలను ఏఈఆర్ఓలు తమ లాగిన్‌లో పరిశీలించి, ధ్రువీకరించిన అనంతరం డీఈఓ లాగిన్‌కు పంపాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కేసులను పరిష్కరించి, మొత్తం ప్రక్రియను సెప్టెంబర్ 19లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీన అవసరమైన ఆధారాలతో హియరింగ్‌కు హాజరయ్యేలా బీఎల్ఓలు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆమోదించిన పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని ఓటరు సమర్పించినప్పుడు, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో స్వర్ణలత, జడ్పీ సీఈఓ సుధీర్, ఎన్నికల విభాగం అధికారి నెమత్ హాలీ, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

మొదటిపేజీ తరువాయి..

ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు. 03 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ఎ÷–లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా



వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు. మ భూములు కాపాడండంటూ పేద రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. 22 ఏ నిషేధిత జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతుల కోసం బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. వారి కోసం జైలుకైనా వెళ్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం 22ఏ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీజేపీ చీఫ్ రామచందర్ రావు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, పేదలకు న్యాయం అన్నారని ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కానీ ఇప్పుడు పేదలు, రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పయింది సరి చేస్తామన్నారని చెప్పారని.. కానీ పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ÷ఔములు విక్రయిస్తేనే రాష్ట్రాభివృద్ధి అంటున్నారని రేవంత్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. భూమి విక్రయాలను గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 22 ఏ రైతుల భూమి మీద పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వస్తే తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. భూభారతి తెస్తే రైతు కష్టం తీరుతుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు, రెవెన్యూ మంత్రి భూములు కూడా 22 ఏలో పడ్డాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు ఇప్పుడు ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. గుంపు మేస్త్రి దరఖాస్తు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మీ భూములు ఏ దరఖాస్తులు లేకుండా 22 ఏలో నుంచి ఎలా తీసేస్తారని ఈ సందర్భంగా వారిని సూటిగా ప్రశ్నించారు. మరి రైతుల భూములు ఎందుకు తియడం లేదని వారిని సందేహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలో భూములు ఎవరికి తెలియకుండా మాయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ÷ూలువుల పేరిట, ప్రాజెక్టుల పేరిట భూములు లాక్కున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇక్కడి భూములు విక్రయించి.. ఆ సూట్ కేసులు ఢిల్లీకి మోస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకో ఏడాది అయితే కాంగ్రెస్‌లో కార్యకర్తలు ఎవ్వరు ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల భూములు నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ లోగా 22 ఏ జీవో తొలగించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# తెలంగాణ కోసం కష్టపడ్డ నన్నే గెంటేశారు



మొదటిపేజీ తరువాయి..

దిగిన రెండో రోజే ఆయన కాంగ్రెస్ పార్టీతో మాట్లాడారు. ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. నెల రోజులు అమెరికాలో ఉండి వేం నరేందర్‌రెడ్డితో సంప్రదింపులు చేశారని ఆరోపించారు. ప్రశాంత్‌రెడ్డికి ప్రజా జీవితం లేదు. ఆయన బాల్కొండ నుంచి పారిపోవాలి. ప్రశాంత్‌రెడ్డి వైఖరి పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లుగా ఉంది. ఆయన మంత్రి కావడానికి నేను ఎంతో ప్రయత్నం చేశా. ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి, ఆనాటి బోధన్ ఎమ్మెల్యేను గెలిపించడానికి ఎంతో కష్టపడ్డాను. అయితే వారందరూ నన్ను పరాజితురాలిని చేశారు. నేను ఏం తప్పు చేశానని తిహాడ్ జైలులో పెట్టారు? నిజామాబాద్ జిల్లా కోడలిగా ఉద్యమం చేసిన నన్ను నాలుగేళ్ల ఈడీ, సీబీఐ వేధింపులకు గురిచేశాయి. చివరకు నేను ఏ తప్పు చేయలేదని తేలింది. నన్ను ఎందుకోసం పార్టీ నుంచి బహిష్కరించారు? తెలంగాణ రక్షణ సేన.. పదవుల కోసం పెట్టిన పార్టీ కాదు. కన్నీళ్లు పెట్టుకున్నానని నేను పిరికిదాన్ని అనుకోవద్దు అని కవిత చెప్పారు. ఈ గడ్డ బిడ్డగా ఇక్కడ మిమ్ములను చూడగానే భావోద్వేగంతో కన్నీళ్లు ఆగడం లేదన్నారు. కేసీఆర్ పెద్ద కొడుకుగా ప్రశాంత్ రెడ్డి చెప్పుకుంటారని.. కానీ, మహాభారతంలో శకుని వంటి వ్యక్తి ఆయనని మండిపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తి రావాల్సిందేనని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 'నిజామాబాద్ కోడలిగా ఇక్కడ పని చేశా. నాకు మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి. మీరే నా ధైర్యం' అని కవిత అన్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే తాను ఎక్కడికైనా, ఏ పార్టీలోకైనా వెళ్లగలనని, కానీ ప్రజల కోసం పనిచేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లో ఉన్నానని చెప్పారు. ఈ సందర్భంగా తనపై నమోదైన కేసులను ప్రస్తావిస్తూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. ఎన్ని కేసులు పెట్టినా నేను తప్పు చేయలేదనే చెప్పా. నన్ను తీహార్ జైలులో ఎందుకు పెట్టారు?' అని కవిత ప్రశ్నించారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు కనికరం చూపకుండా పార్టీ నుంచి వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీగా ఉన్నాను కాబట్టే బాధతో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు. తనను పిరికిదాన్ని అనుకోవద్దని హెచ్చరించారు. జైలులో ఉన్న సమయంలో తన అత్తగారు అండగా నిలిచారని కవిత గుర్తు చేసుకున్నారు. మరోవైపు, కాళేశ్వరం ప్రాజెక్టుపైనా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా నిజామాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికి నీరు అందలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, అప్పటి ఎమ్మెల్యేల ఆస్తులు పదేళ్లలో భారీగా పెరిగాయని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో చేసిందేమీ లేదని కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం నిద్రపోతోందని వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లాలోని ఐదు స్థానాల్లో తెలంగాణ రక్షణ సేన విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి రూ.2లక్షల కోట్ల ఆదాయం వస్తోందని, అందులో రూ.లక్ష కోట్లు కేటాయిస్తే ఉచిత విద్య, వైద్యం అమలు చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తమ కార్యకర్తలను బెదిరించే రోజులు పోయాయని కవిత చెప్పుకొచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడైన కోరుట్ల ఎమ్మెల్యే కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కవిత ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పైనా విమర్శలు గుప్పించారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జిని ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అర్వింద్ కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలమవుతున్నాయని అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తికి ప్రజలు అవకాశం ఇవ్వాలని కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు.

## 'కెరీర్ ముసుగులో కుటుంబ వ్యవస్థను నాశనం చేసుకోవద్దు

హైదరాబాద్, ఆగస్టు 31 ( : ఆధునిక జీవన విధానం, కెరీర్ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి పేరుతో కుటుంబ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల క్షేత్ర సంఘటన మహామంత్రి గుమ్మల్ల సత్యం జీ హెచ్చరించారు. కెరీర్ ఎంత ముఖ్యమో కుటుంబం కూడా అంతే ముఖ్యమని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబం, సమాజం పట్ల బాధ్యతను యువత గుర్తించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని విశ్వహిందూ పరిషత్ బాధ్యతాయుతమైన కార్యకర్తల సమావేశం భాగ్యనగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక సవాళ్లు, కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, యువత భద్రత, జనాభా సమతుల్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గుమ్మల్ల సత్యం జీ మాట్లాడుతూ.. "కెరీర్ కోసం కుటుంబాన్ని వాయిదా వేస్తూ పోతే ఒక దశలో కుటుంబమే లేకుండా పోయే పరిస్థితి వస్తుంది. ఆస్తులు సంపాదించడం మాత్రమే జీవిత లక్ష్యం కాదు. విలువలతో కూడిన కుటుంబాన్ని నిర్మించడం, పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం కూడా ప్రతి వ్యక్తి బాధ్యత" అని అన్నారు. యువత సరైన సమయంలో వివాహం చేసుకొని కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. కుటుంబ వ్యవస్థ బలహీనపడితే దాని ప్రభావం వ్యక్తిపైనే కాకుండా మొత్తం సమాజంపై పడుతుందని పేర్కొన్నారు. జనాభా సమతుల్యతపై సమాజంలో చైతన్యం అవసరమని, భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి కుటుంబం తమ పరిస్థితులు, సామర్థ్యాలకు అనుగుణంగా బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. 'మహిళలు, యువతకు ఎదురవుతున్న సామాజిక సమస్యలపై అవగాహన పెంచడం, కుటుంబ వ్యవస్థను పరిరక్షించడం వంటి అంశాలపై విశ్వహిందూ పరిషత్ మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. "బలమైన కుటుంబం ? బలమైన సమాజం ? బలమైన దేశం" అనే ఆలోచనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్‌ను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయడం, హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడం, రాబోయే కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

# హల్ద్వానీ "శుద్ధీకరణ" ఘటనపై ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలి

## ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ పరమేశ్వర్ కోలేట్కర్

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 31, (ప్రజా జ్యోతి ) హల్ద్వానీ శుద్ధీకరణ ఘటన పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చే యాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ప రమేశ్వర్ కోలేట్కర్ డిమాం డ్ చేశారు. ఈ మేరకు సోమ వారం అదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉత్తరాఖండ్ హల్ద్వా నీలో కాంగ్రెస్ జాతీయ అ ధ్యక్షులు, సీనియర్ దళిత నాయకులు మల్లికార్జున్ ఖ ర్గే పాల్గొన్న సభ అనంతరం రామలీలా మైదానంలో "శు ద్ధీకరణ" కార్యక్రమం నిర్వ హించిన ఘటనపై బాధ్యు లపై





ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ఇతర వర్తించే చట్టాల కింద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకో వాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా చైర్మన్ పరమేశ్వర్ కోలేట్కర్ మాట్లాడుతూ భా రత రాజ్యాంగంలోని ఆర్టిక ల్ 17 అంటరాని తనాన్ని పూర్తిగా నిషేధించిందని, కు లం పేరుతో ఒక మనిషిని లే దా ఆయన పాల్గొన్న కార్య క్రమం జరిగిన ప్రదేశాన్ని అ పవిత్రంగా చూడటం రా జ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.దళిత నాయకుడు పాల్గొన్న సభ జరిగిన ప్రదే శాన్ని శుద్ధీకరణ చేయడం కుల వివక్ష,అంటరానితనం, బిజెపి–ఆర్ఎస్ఎస్ మనువాద భావజాలానికి ప్రతి బింబంగా ఉందని విమర్శిం చారు. ఈ కార్యక్రమాన్ని బ హిరంగంగా సమర్థించిన ఉ త్తరాఖండ్ బిజెపి రాష్ట్ర అ ధ్యక్షులు, రాజ్యసభ సభ్యు లు మహేంద్ర భట్ పాత్ర పై కూడా సమగ్ర దర్యాప్తు చే యాలని డిమాండ్ చేశారు.

మనువాద భావజాలం కా దు – రాజ్యాంగ భావజాల మే దేశానికి మార్గదర్శకం అ ని, దళితుల గౌరవం అని, సామాజిక సమానత్వం కో సం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది అని పరమే శ్వర్ కోలేట్కర్ స్పష్టం చేశా రు.ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు కాంబ్లే శివాజీ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మంథని సాని యా, మనల లింగన్న, కార్య దర్శులు పుంద్ర నర్సింగ్, ద యానంద్, టౌన్ అధ్యక్షులు చంద్రాల రాహుల్, గుడి హ త్నూర్ అధ్యక్షులు దౌలత్ రావు, బండారి సతీష్, జిల్లా నాయకులు, కార్యకర్తలు త దితరులు పాల్గొన్నారు.

# యుద్ధం మానవాళిని వెనక్కి నెడుతోంది

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలోనే పుతిన్‌తో భేటీలో ఉక్రెయిన్‌తో యుద్ధం గురించి భారత్ వైఖరిని వివరించారు మోదీ. 'యుద్ధంలో గడిపే ప్రతి రోజూ మానవాళిని వెనక్కి నెడుతోంది. అదే శాంతి దిశగా వేసే ప్రతి అడుగు మానవాళిలో కొత్త ఆశ, ఉత్సాహాన్ని నింపుతుంది. అంతులేని యుద్ధం నుంచి బయటపడి, యుద్ధానికి ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. మానవాళి సంక్షేమానికి ఇదెంతో అవసరం' అని మోదీ పుతిన్‌కు స్పష్టం చేశారు. ఉక్రెయిన్ సమస్యపై ఇంతకుముందు కూడా తా వి ు ద ం ం చర్చించుకున్నామని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ అన్ని శాంతి ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని, ఇకపైనా అదే కొ న సా గ ు త ు ం ద ని వెల్లడించారు. ప్రధాని మోదీ సోమవారం ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. కిర్గిస్తాన్‌లో జరుగుతున్న షాంఘై కో–ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో ఆ ఇద్దరు కలుసుకున్నారు. కిర్గిస్తాన్ రాజధాని బిష్కేక్‌లో ఆ మీటింగ్ జరిగింది.



ఫిబ్రవరిలో ప్రారంభమైన ఇరాన్ వార్ తర్వాత తొలిసారి ఈ ఇద్దరు నేతలు కలుసుకున్నారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ దళాలు అటాక్ చేసిన విషయం తెలిసిందే. ఇదే సమావేశాల్లో ఆర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పెజెష్కియాన్, మోదీ మధ్య ఎటువంటి సంభాషణ జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. కానీ హోర్ముజ్ జలసంధి అంశంలో చర్చ జరిగి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. పెజెష్కియాన్, మోదీ మధ్య జరిగిన భేటీ గురించి భారత్‌లో ఇరాన్ ఎంబసీ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అయితే అమెరికాకు వ్యతిరేకంగా శక్తులను ఏకీకరించేందుకు పెజెష్కియాన్ ఎస్‌సీవో మీటింగ్‌లో పాల్గొంటున్నారు.

# సదాశివపేటలో రూ. 50 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా కలెక్టరేట్‌లో బిజెపి నాయకుల ఫిర్యాదు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో దాదాపు 50 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణదారుల పలైపోతోంది. పట్టణంలోని పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న కమ్మరి కుంట శిఖం భూమి 4 ఎకరాల 24 గుంటల స్థలాన్ని కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని రేకుల షెడ్లు వేసి అద్దెలు దండుకుంటున్నారు. ఈ అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజలకు ఉపయోగపడేలా పార్కు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిజెపి నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సదాశివపేట పట్టణంలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోతోంది. పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న కమ్మరి కుంట శిఖం పరిధిలోని 4 ఎకరాల 24 గుంటల ప్రభుత్వ భూమిపై ఆక్రమణదారుల కన్ను పడింది. దీని విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు 50 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా. అంత విలువైన స్థలాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో, ఆక్రమణదారులు రేకుల షెడ్లు నిర్మించి నెలకు వేలాది రూపాయలు కిరాయిలు వసూలు చేస్తున్నారు. గతంలో ఈ ఆక్రమణలపై



స్థానిక పత్రికల్లో కథనాలు వచ్చినా, కొందరు బాధ్యతాయుత పౌరులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా అధికారుల తీరులో ఎలాంటి మార్పు రాలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరి వల్ల సదాశివపేట పట్టణ ప్రజలు ఎంతో నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు, అనగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో బిజెపి నాయకులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. "సదాశివపేట పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న కమ్మరి కుంట శిఖం భూమి దాదాపు 50 కోట్ల విలువైనది. అధికారుల అలసత్వం వల్ల ఈ భూమిని ఎవరికి తోచినంత వారు కబ్జా చేసి రేకుల షెడ్లు వేసుకుని అద్దెలు దండుకుంటున్నారు. పలుమార్లు కలెక్టర్ కి విన్నవించినా, పేపర్లలో వార్తలు వచ్చినా అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం దారుణం. వెంటనే ఈ అక్రమ కట్టడాలను కూల్చివేసి, ఆ 4 ఎకరాల 24 గుంటల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. అక్కడ స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా ఒక అందమైన పార్కును నిర్మించాలి. లేనిపక్షంలో బిజెపి తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం." కంటిముందే కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్నా యంత్రాంగం నిద్రమత్తు వీడకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి కమ్మరి కుంట శిఖం భూమిని కాపాడతారో లేదో వేచి చూడాలి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967